RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD

సంపుటి : 11 సంచిక : 98 శుక్రవారం 21 - 11 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయున వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

## బీఆర్ఎస్ కు షాక్... కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ అనుమతి



ఫార్ములా-ఈ కార్ రేసింగ్ కేసులో కేటీఆర్ విచారణకు గవర్నర్ ఆమోదం

ప్రభుత్వం పంపిన దస్త్రంపై సంతకం చేసిన గవర్నర్

త్వరలో కేటీఆర్‌పై అభియోగాలు నమోదు చేయనున్న ఏసీబీ

2 లో

# కలెక్టర్‌గారు తెలుగులో మాట్లాడండి

- కలెక్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన
- త్వరలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం
- కలెక్టర్లు, మహిళా సమాఖ్యలు, స్వయం సహాయక సంఘాలతో వీడియో కాన్ఫరెన్స్
- ఇంగ్లీషులో మాట్లాడే ప్రయత్నం చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్
- స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నందున తెలుగులో మాట్లాడాలని సూచన




వీడియో కాన్ఫరెన్స్ జరుగుతుండగా ఒక కలెక్టర్ ఆంగ్లంలో వివరాలు తెలియజేస్తుండగా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుగులో మాట్లాడాలని సూచించాగా. మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా మహిళా సమాఖ్యలు, స్వయం సహాయక సంఘాల సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆంగ్లంలో వివరాలు వెల్లడించే ప్రయత్నం చేయగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలుగజేసుకుని తెలుగులో మాట్లాడాలని అన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో స్వయం సహాయక సంఘాల సభ్యులు కూడా - మిగతా 2 లో

## ఫిరాయింపు ఎమ్మెల్యేలకు మరోసారి నోటీసులు



- కడియం శ్రీహరి, దానం నాగేందర్‌లకు స్పీకర్ ప్రసాద్ కుమార్ మరోసారి నోటీసులు
- తక్షణమే అఫిడవిట్ దాఖలు చేయాలని పేర్కొన్న స్పీకర్
- 8 మంది ఎమ్మెల్యేల పిటిషన్లపై పూర్తి కానున్న విచారణ
- ఈ నేపథ్యంలో ఇద్దరికి మరోసారి నోటీసులు జారీ చేసిన స్పీకర్

ఫిరాయింపు ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్‌లకు సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మరోసారి నోటీసులు జారీ చేశారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై వివరణ కోరుతూ ఆయన ఈ నోటీసులు జారీ చేశారు. తక్షణమే అఫిడవిట్ - మిగతా 2 లో

# ముఖ్యమంత్రిగా 10వ సారి నితీశ్ కుమార్ ప్రమాణస్వీకారం

- పాట్నాలో జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమం
- నితీశ్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం
- సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హాలకు ఉప ముఖ్యమంత్రి పదవులు
- హాజరైన ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలు
- కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహా పలువురు జాతీయ నేతలు హాజరు



జనతాదళ్ (యునైటెడ్) అధినేత నితీశ్ కుమార్ బీహార్ ముఖ్యమంత్రిగా పదోసారి ప్రమాణస్వీకారం చేసి రికార్డు సృష్టించారు. పాట్నాలోని గాంధీ మైదానంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహా పలువురు జాతీయ నేతలు హాజరయ్యారు. నితీశ్ కుమార్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. బీజేపీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా ఉప ముఖ్యమంత్రులుగా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గాను, నితీశ్ కుమార్ నేతృత్వంలోని కూటమి ఏకంగా 202 సీట్లను కైవసం చేసుకుంది. ఇందులో బీజేపీ 89 స్థానాల్లో గెలుపొందగా, జేడీయూ 85 స్థానాల్లో విజయం సాధించింది. ఈ నేపథ్యంలో ఏర్పాటైన కొత్త మంత్రివర్గంలో బీజేపీ నుంచి 14 - మిగతా 2 లో

## గతేడాది 31 కోట్ల మంది మహిళలపై లైంగిక దాడులు!

ప్రపంచవ్యాప్తంగా ప్రతి ముగ్గురిలో ఒకరు హింసకు బాధితులే

రెండు దశాబ్దాలుగా హింస నివారణలో పురోగతి నామమాత్రం

భాగస్వామి చేతిలో 1.25 కోట్ల మంది బాలికలు హింసకు గురి



2 లో

## తిరుమలలో కల్తీ నెయ్యి కేసులో వైవీ సుబ్బారెడ్డిని ప్రశ్నిస్తున్న సిట్ అధికారులు

- కల్తీ నెయ్యి కేసులో వేగవంతమైన దర్యాప్తు
- టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని విచారిస్తున్న సిట్
- విజయవాడకు రాలేనందంతో హైదరాబాద్‌లోనే ప్రశ్నలు
- పీఏ అప్పన్న ఇచ్చిన సమాచారంతో సుబ్బారెడ్డి విచారణ
- నెయ్యి సరఫరా ఒప్పందాలపై అధికారులు ఆరా



తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగం ఆరోపణలకు సంబంధించిన కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దర్యాప్తును వేగవంతం చేసింది. ఇందులో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) మాజీ ఛైర్మన్, వైసీపీ నేత వైవీ సుబ్బారెడ్డిని సిట్ అధికారులు విచారిస్తున్నారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలోనే ఈ విచారణ కొనసాగుతోంది. తొలుత ఈ కేసుకు సంబంధించి విచారణకు హాజరు కావాలని వైవీ సుబ్బారెడ్డికి సిట్ అధికారులు విజయవాడ నుంచి నోటీసులు జారీ చేశారు. అయితే, తాను అక్కడికి రాలేనని ఆయన సమాధానం - మిగతా 2 లో

# ఆరేళ్ల తర్వాత కోర్టు మెట్లెక్కిన జగన్

- సీబీఐ కోర్టుకు హాజరైన వైఎస్ జగన్
- విచారణకు వ్యక్తిగతంగా హాజరు
- అక్రమాస్తుల కేసులో నాంపల్లి సీబీఐ కోర్టుకు వచ్చిన జగన్
- వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలన్న జగన్ వినతిని తిరస్కరించిన కోర్టు
- సాధారణ ఎమ్మెల్యేగా కోర్టుకు హాజరైన మాజీ సీఎం జగన్
- వైఎస్సార్సీపీ కార్యకర్తల హల్‌చల్
- నాంపల్లి సీబీఐ కోర్టు వద్ద వైఎస్సార్సీపీ కార్యకర్తల హల్‌చల్


బేగంపేటలోనూ భారీగా ట్రాఫిక్‌జామ్



అక్రమాస్తుల కేసులో వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ సీబీఐ ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. న్యాయమూర్తి ఎదుట విచారణకు వచ్చారు. విజయవాడ నుంచి బేగంపేట ఎయిర్‌పోర్టుకు వచ్చి అక్కడి నుంచి నాంపల్లిలోని కోర్టుకు ఆయన చేరుకున్నారు. మరోవైపు వైఎస్సార్సీపీ నేత పేర్ని నాని, - మిగతా 2 లో

## సీఎం చంద్రబాబు తిరుగులేని శక్తి

- ఆనంద్ మహీంద్రా ప్రశంసలు
- 'ఎస్క్రో విధానం' ఆయన దార్శనికతకు నిదర్శనం
- ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా కితాబు
- లక్షల మందికి ఉపాధి కల్పిస్తాం అని సీఐఐ సదస్సులో చంద్రబాబు చేసిన ప్రసంగం వీడియోను ఎక్స్‌లో ఆనంద్ మహీంద్రా పోస్టు చేశారు
- ఆనంద్ మహీంద్రా పోస్టుపై చంద్రబాబు స్పందించి ఆనంద్ మహీంద్రాకు ధన్యవాదాలు తెలియజేశారు.



పెట్టుబడుల ఆకర్షణకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెస్తున్న పాలసీలు, అవిశ్రాంతంగా చేస్తున్న కృషిని మహీంద్రా గ్రూపు సంస్థల ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా కొనియాడారు. చంద్రబాబును తిరుగులేని శక్తిగా ఆయన అభివర్ణించారు. దేశంలో మొట్ట మొదటిసారిగా పెట్టుబడిదారులకే నేరుగా రాయితీలు చెల్లించేందుకు రాష్ట్రంలో ఎస్క్రో విధానాన్ని తీసుకురానున్నట్లు విశాఖలో జరిగిన సీఐఐ సదస్సులో చంద్రబాబు ప్రకటించడం ఆయన దార్శనికతకు - మిగతా 2 లో

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శుక్రవారం 21 - 11 - 2025

# సంపాదకీయం

## బంగ్లాకు మరో ఆయుధం

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా మరణశిక్షకు అర్హురాలని నిర్ణయించడానికి అక్కడి ట్రిబ్యునల్‌కు నూటముప్పైరోజులు సరిపోయింది. నూటముప్పైఐదు పేజీల చార్జిషీటు చేతధరించి ముగ్గురు సభ్యుల ఈ ట్రిబ్యునల్ ఆమె ఎన్నిదుర్మార్గాలకు పాల్పడిందో ఏకరువుపెట్టింది. తనకు వ్యతిరేకంగా నిరసన చేస్తున్నవారిని కాల్చిపారేయమని ఆమె ఆదేశించారని, డ్రోన్లు, హెలికాప్టర్లు ఉపయోగించి మరీ నిరసనకారులపై మారణాయుధాలతో విరుచుకుపడమని భద్రతాబలగాలను ఒత్తిడిచేశారని న్యాయమూర్తులు తేల్చారు. అధికారంలో కొనసాగడానికి అత్యంత అమానుషంగా ప్రవర్తించారంటూ, తీవ్రంగా గాయపడిన నిరసనకారులను సకాలంలో ఆస్పత్రికి తరలించడానికి కూడా భద్రతాదళాలు నిరాకరించాయని న్యాయమూర్తులు బాధపడ్డారు. తీర్పు ఇవ్వడంలో జాప్యం జరిగినందుకు క్షమించమని కూడా ఒక న్యాయమూర్తి అన్నారు. తీర్పు వెలువడగానే, యూనిస్ ప్రభుత్వం హసీనాను తమకు అప్పగించమని డిమాండ్ చేయడం, మన దేశం పొరుగుదేశాన్ని పొగుడుతూనే, అసలు విషయాన్ని నాన్చివేయడం చూస్తూనే ఉన్నాం.ట్రిబ్యునల్ తీర్పు ఎలా రాబోతున్నదో ఊహకు అందనిదేమీ కాదు అని హసీనా కుమారుడు గతంలోనే వ్యాఖ్యానించారు. ట్రిబ్యునల్ విధించబోయేది మరణశిక్ష అని కూడా అన్నారు. హసీనా సైతం తీర్పుకు ముందు ఓ సందేశాన్ని విడుదలచేస్తూ, తీర్పు ఎలా ఉన్నా బాధపడవద్దని తన అవామీలీగ్ కార్యకర్తలను కోరారు. ఆ మాట అంటూనే, తనకు వ్యతిరేకంగా ట్రిబ్యునల్ ఇవ్వబోయే ఏకపక్ష, అప్రజాస్వామిక తీర్పును నిరసించమని కూడా ఆమె ఆదేశించినమేరకు బంగ్లాదేశ్‌లో ఎంత నియంత్రించినా హింస జరిగింది. సరిగ్గా యాభైయేళ్ళక్రితం జరిగిన సైనిక కుట్రలో తండ్రి, తల్లి, ముగ్గురు సోదరులను కోల్పోయి, ఆరేళ్ళపాటు భారత్‌లో ఇందిర నీడన తలదాచుకొని, తిరిగి స్వదేశంలో కాలూని అధికారాన్ని చేజిక్కించుకున్న హసీనా గతం ఇప్పుడు అందరికీ గుర్తుకువస్తోంది. జియావుర్ రహ్మాన్ భార్య ఖలీదాజియామీద అలుపెరగని, సాహసోపేత పోరాటాలు చేశారు. ఇద్దరు బేగంల మధ్య సాగిన ఆధిపత్య పోరాటంలో ముజబూర్ రహ్మాన్ కుమార్తె పైచేయి సాధించారు. గద్దెనెక్కిన ఐదేళ్ళలో మళ్ళీ దిగవలసి వచ్చింది కానీ, ఆ తరువాత అధికారాన్ని శాశ్వతం చేసుకోవడం ఎలాగో ఆమెకు తెలిసొచ్చింది. ఖలీదా సహా బీఎన్పీ అధినాయకుల నిర్బంధాలు, ఆ పార్టీకి అండగా ఉన్న జమాతే వంటే ఇస్లామిక్ ఛాందసశక్తులను అధికారికంగానూ, అనధికారికగానూ హసీనా చీల్చిచెండాడారు. హసీనా పాలనలో బంగ్లాదేశ్ వేగంగా వృద్ధిచెందింది. మౌలికసదుపాయాల ప్రాజెక్టులు పూర్తయ్యాయి, పేదరిక నిర్మూలనలోనూ మంచిపేరుతెచ్చుకుంది. కానీ, అధికారాన్ని సుస్థిరం చేసుకోవడానికి ఆమె అనుసరించిన అనైతిక విధానాల మీద విమర్శలు కాదనలేనివి.తనకు వ్యతిరేకంగా సాగిన విద్యార్థి ఉద్యమంపట్ల హసీనా నిర్దయగా వ్యవహరించారన్నదీ వాస్తవమే. ఆ తరువాత ఆమె దిగివచ్చినా, అప్పటికే పరిస్థితి చేజారింది. రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమం తన లక్ష్యాన్ని సాధించుకున్న తరువాత నిజానికి చల్లారినా, స్వల్పకాలంలోనే తిరిగి రాజుకోవడం వెనుక జమాత్ ఇస్లామీ, బీఎన్పీ ఉండటంతో ఆమె కఠినంగా వ్యవహరించాల్సి వచ్చిందని అంటారు. పాకిస్థాన్ ఒత్తిడి కారణంగా అమెరికా, దాని మిత్రదేశాలు కొన్ని ఆమెకు పూర్తి వ్యతిరేకంగా వ్యహరించాయి. ఆమె ఢిల్లీ పారిపోయి వచ్చిన తరువాత, బంగ్లాదేశ్‌లో అప్పటినుంచి ఇప్పటివరకూ సాగిన పరిణామాలన్నీ ఆమె పట్ల ఏయే శక్తులు ఏ లక్ష్యాల సాధనకోసం కత్తికట్టాయో తెలియచెబుతాయి. గృహనిర్బంధంలో ఉన్న ఖలీదా విదేశీ చికిత్సతో ఎన్నికలకు సిద్ధపడటం, వేలాదిమంది జమాత్ యోధులు జైళ్ళ నుంచి బయటకు రావడం, ముజబూర్ రహ్మాన్ విగ్రహాలను మాత్రమే కాదు, ఆయన ఆధ్వర్యంలో సాగిన విముక్తి పోరాటాన్ని సైతం చరిత్ర నుంచి చెరిపేసి, అప్పట్లో ఊచకోతకోసిన పాకిస్థాన్‌ను ఘనంగా ఊరేగించడం చూస్తూనే ఉన్నాం.ట్రిబ్యునల్ తీర్పు వరకూ ఆగకుండానే, యూనిస్ ప్రభుత్వం ఎప్పుడో ఆమె పార్టీని నిషేధించి ఎన్నికల్లో పాల్గొనకుండా చేసింది. అధికార వ్యవస్థలన్నీ కలసికట్టుగా ఆమెను భౌతికంగా అంతం చేయడానికి ఇప్పుడు సిద్ధపడుతున్నాయి. దేవుడు ఇచ్చిన ప్రాణాన్ని ఆయన మాత్రమే తీసుకోగలడు, అప్పటివరకూ ప్రజలకోసం పనిచేస్తాను అని హసీనా తన కార్యకర్తలకు ధైర్యవచనాలు చెబుతున్నారు కానీ, యాభైయేళ్ళ తరువాత, మళ్ళీ మన దేశంలో తలదాచుకున్న ఆమె, తిరిగి బంగ్లాలో కాలూని యుద్ధం చేయగల అవకాశం లేనేలేదు. ఇప్పటికే పలుమార్లు ఆమె అప్పగింత కోరిన యూనిస్ ప్రభుత్వానికి మన మీద ఒత్తిడిపెంచేందుకు ఇప్పుడు మరో ఆయుధం చేతికి అందివచ్చింది అంతే.

## తిరుమలలో కల్తీ నెయ్యి కేసులో వైవీ సుబ్బారెడ్డిని ప్రశ్నిస్తున్న సిట్ అధికారులు

**మొదటిపేజీ తరువాయి** – ఇవ్వడంతో, సిట్ అధికారులే నేరుగా హైదరాబాద్ కు వచ్చి ఆయన ఇంట్లోనే ప్రశ్నిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సుబ్బారెడ్డి టీటీడీ ఛైర్మన్‌గా వ్యవహరించారు. ఆ సమయంలో లడ్డూ తయారీకి నెయ్యి సరఫరా చేసిన సంస్థలు, వాటితో కుదుర్చుకున్న ఒప్పందాలు, ఛైర్మన్ హోదాలో తీసుకున్న నిర్ణయాలపై అధికారులు వివరాలు రాబడుతున్నట్లు సమాచారం.ఇదే కేసులో ఇప్పటికే వైవీ సుబ్బారెడ్డి వ్యక్తిగత సహాయకుడు (పీఏ) అప్పన్నను సిట్ అధికారులు అరెస్ట్ చేసి విచారించారు. ఆయన నుంచి పలు కీలక విషయాలు సేకరించినట్లు తెలుస్తోంది. ఆ సమాచారం ఆధారంగానే ఇప్పుడు సుబ్బారెడ్డిని విచారిస్తున్నట్లు సమాచారం. ఈ విచారణ తర్వాత కేసులో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయోనని ఆసక్తి నెలకొంది.

## ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారం చేసిన నితీశ్ కుమార్




**మొదటిపేజీ తరువాయి** – మందికి, జేడీయూ నుంచి 9 మందికి చోటు దక్కింది.నితీశ్ కుమార్ దాదాపు 19 ఏళ్లుగా బీహార్ ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతున్నారు. 2000 సంవత్సరంలో తొలిసారి సీఎంగా ఏడు రోజులు మాత్రమే పనిచేసిన ఆయన, ఇప్పుడు పదోసారి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా నితీశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. “రాజకీయాల్లో ఎంతో అనుభవం, రాష్ట్రానికి మంచి పాలన అందించిన అద్భుతమైన రికార్డు నితీశ్‌కు ఉంది” అని ఆయన కొనియాడారు.

## కలెక్టర్‌గారు తెలుగులో మాట్లాడండి

ఉన్నారని, వారందరికీ అర్థమయ్యేలా వీలైనంత వరకు తెలుగులో మాట్లాడాలని ఆయన సూచించారు. దీంతో కలెక్టర్ గరిమ తెలుగులో వివరాలు వెల్లడించారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేలకు మరోసారి నోటీసులు



**మొదటిపేజీ తరువాయి** – దాఖలు చేయాలని పేర్కొన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ గతంలో నోటీసులు జారీ చేయగా, సమాధానం ఇచ్చిన 8 మందిపై విచారణ కొనసాగుతోంది. దానం నాగేందర్, కడియం శ్రీహరి మాత్రం సమాధానం ఇచ్చేందుకు మరికొంత సమయం కావాలని కోరారు.8 మంది ఎమ్మెల్యేలకు చెందిన పిటిషన్లపై విచారణ పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో సభాపతి వారిద్దరికి మరోసారి నోటీసులు జారీ చేశారు. తక్షణమే అఫిడవిట్ దాఖలు చేయాలని అందులో పేర్కొన్నారు. విచారణ పూర్తయిన ఎమ్మెల్యేలకు సంబంధించి న్యాయ సలహాలు, సూచనలు తీసుకున్న తర్వాత సభాపతి నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది.

# ఆరేళ్ల తర్వాత కోర్టు మెట్లెక్కిన జగన్

**మొదటిపేజీ తరువాయి** – మరో ముగ్గురు నేతలను కోర్టు లోపలికి పోలీసులు అనుమతించలేదు. దీంతో వారు గేట్ వద్దే ఆగిపోయారు.ఈ కేసులో 2013 సెప్టెంబర్ నుంచి జగన్ బెయిల్‌పై ఉన్నారు. ఇప్పుడు కూడా వ్యక్తిగత హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరగా సీబీఐ తీవ్రంగా వ్యతిరేకించింది. ఆరేళ్లుగా జగన్ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరు కావడం లేదని, ఈ కేసుల్లో డిశ్చార్జి పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతున్నందున ప్రత్యక్షంగా హాజరవ్వాలని సీబీఐ తెలిపింది. దీంతో ఈ నెల 21లోగా వ్యక్తిగతంగా హాజరవ్వాలని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఒకరోజు ముందే ఆయన కోర్టుకు హాజరయ్యారు.

**వివేకా కుమార్తెను పలకరించని జగన్ :** వివేకా హత్య కేసులో సీబీఐ దర్యాప్తు కొనసాగించే పిటిషన్‌పై వాదనలకు సునీత హాజరయ్యారు. ఈ కేసులో నిందితులు వైఎస్ భాస్కర్‌రెడ్డి, అవినాష్ రెడ్డి, శివశంకర్ రెడ్డి వాదనలు వినిపించారు. అదే సమయంలో అక్రమాస్తుల కేసులో జగన్ కోర్టుకు హాజరయ్యారు. ఒకరికొకరు ఎదురపడ్డా సునీతను చూసి కూడా జగన్ పలకరించకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఒకే కుటుంబానికి చెందిన బాధితులు, నిందితులు ఒకేసారి కోర్టుకు హాజరయ్యారంటూ పలువురు అభిప్రాయపడ్డారు.

**రోడ్డుపై నినాదాలు :** జగన్ నాంపల్లిలోని సీబీఐ కోర్టుకు హాజరుతో అక్కడికి చేరుకున్న వైఎస్సార్సీపీ కార్యకర్తలు అత్యుత్సాహం ప్రదర్శించారు. కోర్టు సమీపంలో రోడ్డుపై గుంపులుగా చేరి నినాదాలు చేశారు. ‘2029లో రప్పా రప్పా’ అంటూ రాసి ఉన్న బ్యానర్లు ప్రదర్శించారు. వైఎస్సార్సీపీ శ్రేణుల హల్‌చల్‌తో ఆ మార్గంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.అంతకుముందు బేగంపేట ఎయిర్‌పోర్టు వద్దకు ఆయన చేరుకోవడంతో పెద్దఎత్తున వైఎస్సార్సీపీ కార్యకర్తలు అక్కడ హల్‌చల్ చేశారు. దీంతో బేగంపేటలో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. దీంతో పలువురు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. అనంతరం పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. అంతకుముందు వైఎస్సార్సీపీ కార్యకర్తలు విమానాశ్రయంలోకి ప్రవేశించేందుకు ఒకేసారి యత్నించడంతో పోలీసులు లాఠీఛార్జ్ చేశారు.

**విధిలేక నేడు కోర్టుకు :** సీబీఐ కోర్టు అనుమతితో గత నెల జగన్ యూరప్ పర్యటనకు వెళ్లారు. తిరిగి వచ్చాక కోర్టు ఎదుట హాజరుకావాలని న్యాయస్థానం షరతు విధించింది. యూరప్ నుంచి తిరిగి వచ్చిన



జగన్ వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని లేదా ఆన్ లైన్ ద్వారా హాజరు అయ్యేందుకు అనుమతి ఇవ్వాలని సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సీబీఐ అధికారులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అక్రమాస్తుల కేసులో జగన్ ఆరేళ్లుగా కోర్టుకు హాజరు కావడం లేదని సీబీఐ పీపీ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ కేసుల్లో డిశ్చార్జ్ పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతున్నందను జగన్ హాజరు అయ్యేలా ఆదేశించాలని కోర్టును కోరారు. సీబీఐ వాదనను పరిగణలోకి తీసుకున్న సీబీఐ కోర్టు నవంబర్ 21వ తేదీ లోపు నేరుగా విచారణకు రావాలని ఆదేశించింది. దీంతో జగన్ విధిలేని పరిస్థితుల్లో ఇవాళ కోర్టుకు హాజరయ్యారు.

# సీఎం చంద్రబాబు తిరుగులేని శక్తి

**మొదటిపేజీ తరువాయి** – నిదర్శనం అని ఆనంద్ మహీంద్రా ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.‘పారిశ్రామికవేత్తల కోసం రాష్ట్ర ప్రభుత్వం రాయితీలు, భూ కేటాయింపులు, త్వరితగతిన ఇతర అనుమతులు ఇస్తోందని, అధికారుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా ఎస్క్రో విధానాన్ని తెస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మేం అనుసరిస్తున్న విధానాలతోనే గత 18 నెలల్లోనే 20 బిలియన్ అమెరికా డాలర్ల పెట్టుబడులు వచ్చాయని ఆయన వివరించారు. రాబోయే మూడు ఏళ్లలో ఒక ట్రిలియన్ అమెరికా డాలర్ల పెట్టుబడులు సాధిస్తామని చెప్పారు. లక్షల మందికి ఉపాధి కల్పిస్తాం’ అని సీఐఐ సదస్సులో చంద్రబాబు చేసిన ప్రసంగం వీడియోను ఎక్స్‌లో పోస్టు చేశారు.

**‘మహీంద్రాకు స్వాగతం పలికేందుకు ఎదురుచూస్తున్నా’ :** ఆనంద్ మహీంద్రా పోస్టుపై చంద్రబాబు స్పందించారు. ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు. త్వరలో మీకు ఏపీలో ఆత్మీయంగా స్వాగతం పలికేందుకు ఎదురు చూస్తున్నానని ఎక్స్‌లో పోస్టు చేశారు.ఇటీవలే విశాఖలో జరిగిన సీఐఐ సమ్మిట్ చరిత్ర



తిరగరాసేలా సూపర్ హిట్ అయ్యిందని ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 17 నెలల్లో రూ.20 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు సాధించమని అన్నారు. విశాఖ వేదికగా జరిగిన 30వ సీఐఐ రెండు రోజుల భాగస్వామ్య సదస్సులో 613 ఒప్పందాలు ద్వారా 13.25 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని వెల్లడించారు.

**సీఎం చంద్రబాబుపై ఆనంద్ మహీంద్రా ప్రశంసలు – ఎందుకంటే?**

ఇదిలా ఉండగా గతంలోనూ ఏపీ సీఎం చంద్రబాబు ఆలోచనలు అద్భుతంగా ఉంటాయని ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా అన్నారు. ఈ మేరకు ఆయన ‘ఎక్స్’లో పోస్టు చేసిన సంగతి తెలిసిందే. అరకు కేఫ్‌లు విస్తరిస్తున్న తీరును చూసి ఆయన సంతోషిస్తారని ఆయన అన్నారు. పారిస్ కేఫ్‌ల్లోని ఎలక్ట్రానిక్ స్క్రీన్ల పై అరకులోని గిరిజనుల జీవనశైలికి సంబంధించిన వీడియోలు, చిత్రాలు ప్రదర్శించనున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడి కాఫీ ప్యాకేజింగ్‌తో పాటు నుంచి గిరిజనుల వేషధారణ, భారతదేశంలోని వైవిధ్యమైన రంగుల స్ఫూర్తితో రూపొందించినట్లు తెలిపారు.

**చంద్రబాబు రీ ట్వీట్ :** మరోవైపు గతంలో అరకు కాఫీపై ఆనంద్ మహీంద్రా ‘ఎక్స్’లో ఆసక్తికర పోస్టు పెట్టిన విషయం తెలిసిందే. ‘పారిస్‌లో మా రెండో అరకు కాఫీ స్టాల్’ అంటూ వీడియో పెట్టారు. దీనిపై సీఎం చంద్రబాబు స్పందించారు. పచ్చని అరకు లోయ నుంచి పారిస్ నడిబొడ్డుకు ‘మేడ్ ఇన్ ఏపీ’ ఉత్పత్తి చేరడం, ప్రపంచ వ్యాప్తంగా తగిన గుర్తింపు లభించడం స్ఫూర్తిదాయకమని సీఎం పేర్కొన్నారు. గిరిజన మూలాల నుంచి వచ్చిన అరకు కాఫీలో బీన్ నుంచి కప్పు వరకు దాని ప్రయాణం అందరికి ఆదర్శనీయమంటూ ఆనంద్ మహీంద్ర చేసిన ట్వీట్‌ను చంద్రబాబు రీ ట్వీట్ చేశారు.

# గతేడాది 31 కోట్ల మంది మహిళలపై లైంగిక దాడులు!

**మొదటిపేజీ తరువాయి** – మహిళలపై హింస ప్రపంచవ్యాప్తంగా అత్యంత తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనగా కొనసాగుతోందని, ఈ సమస్య పరిష్కారంలో గత రెండు దశాబ్దాలుగా చెప్పుకోదగ్గ పురోగతి లేదని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) ఆందోళన వ్యక్తం చేసింది. నవంబర్ 25న అంతర్జాతీయ మహిళా హింసా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం విడుదల చేసిన నివేదికలో అనేక దిగ్భ్రాంతికర విషయాలను వెల్లడించింది.గడిచిన 12 నెలల్లో ప్రపంచవ్యాప్తంగా 31.6 కోట్ల మంది మహిళలు, 1.25 కోట్ల మంది కౌమార బాలికలు లైంగిక హింసకు గురయ్యారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ముగ్గురు మహిళల్లో ఒకరు (దాదాపు 84 కోట్ల మంది) తమ జీవితకాలంలో భాగస్వామి ద్వారా గానీ, ఇతరుల వల్ల గానీ హింసను ఎదుర్కొన్నారని, 2000 సంవత్సరం నుంచి ఈ సంఖ్యలో పెద్దగా మార్పు లేదని నివేదిక పేర్కొంది.15-19 ఏళ్ల వయసున్న బాలికల్లో 16 శాతం మంది (1.25 కోట్లు) తమ భాగస్వామి చేతిలో శారీరక లేదా లైంగిక హింసకు గురైనట్లు




తేలింది. భాగస్వామి ద్వారా జరిగే హింసను తగ్గించడంలో పురోగతి చాలా నెమ్మదిగా ఉందని, గత 20 ఏళ్లలో ఏటా కేవలం 0.2 శాతం మాత్రమే తగ్గిందని డబ్ల్యూహెచ్‌వో తెలిపింది. భాగస్వాములు కాకుండా ఇతరుల వల్ల 15 ఏళ్ల వయసు నుంచి 26.3 కోట్ల మంది మహిళలు లైంగిక హింసకు గురయ్యారని, అయితే సామాజిక అపవాదు, భయం కారణంగా కొందరు వెల్లడించరని, దాని వల్ల ఈ సంఖ్య ఇంకా ఎక్కువే ఉండవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.“మహిళలపై హింస మానవాళి ఎదుర్కొంటున్న పురాతన, విస్తృతమైన అన్యాయాలలో ఒకటి. అయినా దీనిపై చర్యలు చాలా తక్కువగా ఉన్నాయి. జనాభాలో సగం మంది భయంతో జీవిస్తున్న ఏ సమాజాన్నీ సురక్షితమైనదిగా పిలవలేం” అని డబ్ల్యూహెచ్‌వో డైరెక్టర్-జనరల్ డాక్టర్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వాలు తక్షణమే స్పందించి, నివారణ కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని, బాధితులకు అండగా నిలిచే వ్యవస్థలను బలోపేతం చేయాలని నివేదిక పిలుపునిచ్చింది.

# బీఆర్ఎస్ కు షాక్... కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ అనుమతి

**మొదటిపేజీ తరువాయి** – ఈ- కార్ రేసింగ్ కేసులో కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతిలిచ్చారు. ఆయనను ఏసీబీ విచారించేందుకు అనుమతులు మంజూరు చేశారు. ఇప్పటికే ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌లో 4 సార్లు ఏసీబీ విచారణకు కేటీఆర్ హాజరయ్యారు. రూ.54.88 కోట్ల నిధుల దుర్వినియోగం కేసులో ఏసీబీ ఈ విచారణ జరుపుతోంది. ఈ కేసులో కేటీఆర్ పాత్రపై సాక్ష్యాలు ఉన్నాయంటూ ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇవ్వలాంటూ గవర్నర్‌ను ఏసీబీ అనుమతి కోరింది. ఈ మేరకు గతంలోనే ఏసీబీ లేఖ రాసింది. దానిని పరిశీలించిన గవర్నర్ తాజాగా కేటీఆర్ విచారణకు అనుమతి జారీ చేశారు. ఈ-కార్ రేసింగ్ కేసులో ఏసీబీ త్వరలోనే ఛార్జిషీట్ దాఖలు చేయనుంది.

**వైదొలగడం వెనుక కారణాలపై ఆరా :** ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌పై 2022 అక్టోబరు 25న ఒప్పందం కుదిరింది. ఫార్ములా-ఈ ఆపరేషన్స్, ఏస్ నెక్స్ట్ జెన్, పురపాలక శాఖలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. 9, 10, 11, 12వ సీజన్ల కార్ రేస్‌లు హైదరాబాద్‌లో నిర్వహించేలా ఒప్పందం కుదిరింది. 2023 ఫిబ్రవరి 10, 11 తేదీల్లో నెక్లెస్‌రోడ్‌లో తొమ్మిదో సీజన్ రేసింగ్ నిర్వహించారు. తదుపరి ఏడాది 10 వ సీజన్ నుంచి ఏస్ నెక్స్ట్‌జెన్ అకస్మాత్తుగా తప్పుకుంది. దాంతో ప్రమోటర్‌గా హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ)నే పోషించాలని అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశించారు.

**ఈ నిర్ణయంతోనే వివాదం :** ఈ నేపథ్యంలో 2023 అక్టోబరు 54.88 కోట్లను ఫార్ములా-ఈ ఆపరేషన్స్ సంస్థకు హెచ్‌ఎండీఏ నేరుగా బదిలీ చేసింది. ఈ వ్యవహారమే ఇప్పుడు ఈ మొత్తం వివాదానికి తెరలేపింది. హెచ్‌ఎండీఏ బోర్డు, ఆర్థికశాఖ, ఆర్బీఐ అనుమతి లేకుండానే ఈ చెల్లింపులు జరిగాయి. వీటిలోనూ రూ.46 కోట్ల వరకు డాలర్ల రూపంలో చెల్లించారనేది ప్రధాన అభియోగం. ఈ మేరకు ఏసీబీ విచారణ జరిపింది.

**ఏ1గా కేటీఆర్ :** ఈ చెల్లింపులపై ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏసీబీ గత ఏడాది డిసెంబర్‌లో విచారణ ప్రారంభించింది. రేసింగ్‌లో అవకతవకలపై ఏసీబీ కేసు నమోదు చేసింది. ఇందులో ఏ1గా అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, ఏ3గా హెచ్‌ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి పేర్లను చేర్చింది. ఇందులో కేటీఆర్‌ను ఏసీబీ ఇప్పటివరకు 2 సార్లు నోటీసులు జారీచేసి విచారించింది.ఈ కేసులో మొదట్లో కీలకంగా ఉన్న ఏస్‌నెక్స్ట్‌జెన్ సంస్థ ప్రతినిధులను ఏసీబీ జనవరిలో విచారించింది. ఏస్ నెక్స్ట్‌జెన్ సంస్థ డైరెక్టర్ అనిల్‌ను దర్యాప్తు అధికారులు సుమారు రెండున్నర గంటల పాటు ప్రశ్నించారు. ఈ కేసులో ఏస్ నెక్స్ట్రజెన్ సంస్థనే రేసు నిర్వహించాల్సి ఉండగా కార్ రేస్‌కు సంబంధించి



అనుమతులు పొందేందుకు సమర్పించిన పత్రాలు, బ్యాంకు ఖాతాలకు సంబంధించి వివరాలు గురించి ఏసీబీ అధికారులు ప్రశ్నించారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వలె మేం ఇక్కడ అరెస్టులు చేయడం లేదు

**కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**తెలంగాణలో ఇక కేసీఆర్ అనేది గతం అన్న కోమటిరెడ్డి**

**తెలంగాణలో భవిష్యత్తు కాంగ్రెస్‌దే అన్న కోమటిరెడ్డి**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో 99 శాతం సీట్లు గెలుచుకుంటామని ధీమా**

**తాము కక్ష సాధింపు చర్యలకు పాల్పడబోమని స్పష్టీకరణ**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వలె తాము ఇక్కడ అరెస్టులు చేయడం లేదని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడదని స్పష్టం చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో ఇకపై కేసీఆర్ అనేది గతమని ఆయన అన్నారు. ఆయన శకం ముగిసిందని, భవిష్యత్తు అంతా కాంగ్రెస్ పార్టీదేనని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 99 శాతం స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కయ్యాయని, ఈ విషయం ప్రజలకు అర్థమైంది కాబట్టే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించిందని వ్యాఖ్యానించారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ ఆమోదం తెలిపిన విషయంపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, తాము ఎలాంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడబోమని స్పష్టం చేశారు. కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే ప్రతిపక్షమంతా ఎప్పుడో జైలులో ఉండేదని ఆయన వ్యాఖ్యానించారు. ఫార్ములా ఈ-కారు రేసు కేసులో రాజకీయ జోక్యం



లేదని అన్నారు. చట్ట ప్రకారమే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ప్రతిపక్షల నేతల విచారణలో తమ ప్రమేయం ఉండదని తేల్చి చెప్పారు.

# ఆత్మస్థైర్యమే.... ఆయుధం

**తెలంగాణసేన :** నేడు యువత మేధస్సులో పదును తగ్గింది, ఆలోచనలో లోతు తగ్గిపోయింది. ఆవేశంలో వేగం పెరిగింది. కానీ వెళ్లాల్సిన గమ్యం ఏది అనేదే తెలియకుండానే పరుగెడుతున్నారు, జీవితాన్ని సార్థకం చేసుకునే వయస్సులో, తప్పటడుగులతో జీవితాన్ని నాశనం చేసే నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఆధునికపోకడలు అధికమయ్యాయి, విలువలు, బాధ్యతలను వదిలేసేస్తున్నారు, సంతోషం, ఎంటర్టైన్మెంట్, ఎంజాయ్ అనే పేర్లతో నా జీవితం నా ఇష్టం అనే క్షణికానందంతో జీవితాలను అతలాకుతలం చేసుకుంటున్నారు, వాళ్ళ జీవితానికి ఇవ్వాల్సిన విలువ, పెద్దలకు, సమాజానికి ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వలేక సర్వస్వము కోల్పోతున్నారు. సామజిక స్పృహ, ధైర్యం లేని చోట, అవకాశాలు కనిపించవు. ఆత్మస్థైర్యం వదిలేసినప్పుడు, ప్రతి సమస్య పెద్ద కొండలా అనిపించేలా ఉంటుంది. భయంతో, అయోమయంతో, ఒక్క తప్పు అడుగు జీవితాన్ని తప్పు దిశలో నడిపేస్తోంది. విద్యార్థి దశ అభివృద్ధి కాలం, అభివృద్ధికి అన్వేషణ సమయం, జీవితానికి పునాది వేసే వయస్సు. కానీ ఈ దశలోనే యువత. దిశ మార్చి, దారి తప్పి, తమలో ఉన్న అద్భుతమైన శక్తిని మరచిపోతున్నారు. వాళ్లలో కొరత ప్రతిభలో కాదు, ధైర్యాన్ని నిలబెట్టే మనసులో. వారికి లోపం బుద్ధిలో కాదు, సహనం, ఓర్పు మరియు జీవితాన్ని చదివే కళలో. యువత ఇప్పటికైనా గ్రహించాలి జీవితం ఒక్క రోజులో సార్థకం కాదు. కానీ తీసుకునే ఒక్క నిర్ణయం మాత్రం జీవితాన్ని మార్చిపెట్టగలదు. మనస్సులో పదును పెరిగితేనే, జీవితంలో వెలుగు పుడుతుంది. జీవితాన్ని అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తే చుట్టూ సమాజంలో కనిపించేవాటిలో ఎన్నో విషయాలను




నేర్చుకోవచ్చు, అనేక సంఘటనల నుంచి గ్రహించవచ్చు, విజయం సాధించిన ఎందరో మీ ముందు కనిపిస్తున్నారు, మీకు తెలియని వాళ్ళ జీవితాలకన్నా, మీకు కనిపిస్తున్న వాళ్ళ జీవితాలను గ్రహించండి, సచిన్ టెండూల్కర్, ధోని, విశ్వనాథ్ ఆనంద్, గుకేష్ దొమ్మరాజు మిథాలి రాజ్, పి. వి.సింధు, సుందర్ పిచాయ్, ప్రభుత్వ ఉద్యోగాల కోసం కష్టపడి సాదించుకునేవాళ్ళు, చిన్న స్థాయి ఉద్యోగం నుంచి అత్యున్నతమైన స్థాయికి చేరుకునేవాళ్ళు, వీధిలో వ్యాపారం నుంచి విదేశాలలో ఎగుమతులు చేసే స్థాయికి వచ్చినవాళ్లు, రీసెంట్ గా చిన్న వయస్సులోనే శాసనసభ్యురాలిగా ఎన్నికైన మైథిలీ ఠాకూర్ ఇలా ఇందరో ఉన్నారు, వ్యాపారాలలో విజయపరంప సాగిస్టున వ్యాపార వేత్తలు, ఇంకా ముఖ్యంగా మీకు కనిపిస్తున్న ఐఏఎస్, ఐపీస్ లు ఇలా ఎందరో మీ చుట్టే ఉన్నారు. వాళ్ళ జీవితాలను పరిశీలించండి, ఎన్ని ఒదిగుడుకులు ఎదుర్కొని సాధించారో అర్థం అవుతుంది, విజయం సాదించినవాళ్ళు మొదటి ప్రయత్నంలోనే గెలుపు సాధించలేదు, లక్ష్యాన్ని ఏర్పరచుకొని అహర్నిశలు కష్టపడ్డారు, ఆకలి బాధలను ఓర్చుకున్నారు, కన్నీళ్లను దిగమింగుకున్నారు, ఓడిపోయినా పట్టు విడువలేదు, లక్ష్యాన్ని సాధించేవరకు యుద్ధమే చేసారు, జీవిత ఆశయాన్ని నిలబెట్టుకున్నారు, జీవితాన్ని సార్థం చేసుకోవడం ఒక కల, ఆ కలను సాధిస్తే మీరే ఎందరికో మార్గదర్శకులు అవుతారు, జీవితం ఎడారి, రహదారిని నిర్మించుకోవలసింది మీరే, తప్పటడుగు వేస్తే జీవితం అగాధంలోకే వెళ్తుంది, మనిషి బానిసగా మార్చే వ్యసనాలను దరి చేరనీయకపోతే మీరు రహదారిలోనే వెళ్తునట్టే. ఎవ్వరో వచ్చి మేల్కొల్పరు, మీ జ్ఞానమే మీకు మేలుకొలుపు అవ్వాలి, జీవితం అత్యంత విలువైనది, కోల్పోవడం క్షణమే, కానీ నిలుపుకోవడం సాధించుకోవడం సాగిపోవడం జీవితాన్ని సార్థం చేసుకోవడమే. మనస్సును సానుకూలమైన వాటిపట్ల కేంద్రీకరిస్తే శక్తివంతంగా మారుతుంది, మీ దశ మార్చే వెలుగు రేఖ అవుతుంది, మీ దిశనే మార్చేస్తుంది, ఆలోచన ఓ విత్తనం, ఆచరణే దానికి జీవం. సాధిస్తే మహా వృక్షమే అవుతుంది, కావలసింది మీలో దృఢమైన సంకల్పం, ఆత్మసైర్యమే ఆయుధంగా మారాలి, దృఢమైన ఆచరణ కొనసాగిస్తే మీరే విజేత.

**డాక్టర్. వై. సంజీవ కుమార్,**
ఫౌండర్ & ప్రెసిడెంట్,
స్కై ఫౌండేషన్,
9393613555,
9493613555.



## కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను వ్యతిరేకిద్దాం

**గద్వాల, తెలంగాణ సేన న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లాలో టి జె ఎస్ కార్యాలయంలో లో వాల్ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంల తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాల్,TPF ప్రభాకర్ TJS ప్రకాష్ గౌడ్, SKM జిల్లా నాయకులు సంకాపురం మల్లేష్,రంగన్న,, AiSF ప్రవీణ్ BKMU ఆశన్న తదితరులు పాల్గొన్నారు. మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వ రైతు కార్మిక వ్యతిరేక కార్పొరేట్ కంపెనీల అనుకూల విధానాలను వ్యతిరేకిస్తూ నవంబర్ 26న జిల్లా కేంద్రాలలో కార్యక్రమాలను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. కార్పొరేట్ కంపెనీల దోపిడీకి వ్యతిరేకంగా, దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడాలని, పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని నాలుగు లేబర్ కోడ్లలకు వ్యతిరేకంగా బ్లాక్ డేని పాటించడం, విద్యుత్ సవరణ బిల్లు 2025 ను ఉపసవరించాలని,రుణమాఫీ చట్టం చేయాలని, తదితర డిమాండ్లపై పోరాటాలను ఉధృతం చేసి నా,సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయడం లాంటి అనేక కార్యక్రమాలను సంవత్సరాలుగా నిర్వహిస్తున్నా ,కేంద్ర పాలకులు స్పందించక పోగా కార్పొరేట్



అనుకూల విధానాలను బరితెగించి అమలు చేయటానికి పూనుకుంటున్నారు. కేంద్ర పాలకుల విధానాలకు వ్యతిరేకంగా నవంబర్ 26వ తారీకున జిల్లా కేంద్రాలలో జరుగు కార్యక్రమాలను జయప్రదం చేయటానికి అధిక సంఖ్యలో రైతులను, కార్మికులను ప్రజలను సమీకరించాల్సిందిగా సంయుక్త కిసాన్ మోర్చా విజ్ఞప్తి చేస్తుంది.

పంటలకు మద్దతు ధరల చట్టం చేయాలని, రుణమాఫీ చట్టం చేయాలని ,విద్యుత్ సవరణ బిల్లు 2025 ను ఉపసంహరించాలని ,ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు అమలు చేయాలని రోజుకు 700 వేతనం ఇవ్వాలని, అకాల ఏకదాటి వర్షాలకు నష్టపోయిన పంటలకు నష్టపరిహారం ఆహార పంటలకు ఎకరాకు 25 వేలు ఉ ద్యాన వాణిజ్య పంటలకు ఎకరాకు 50,వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని, 2013 భూ సేకరణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, పంటలకు బోనస్ ఇవ్వాలని, లేబర్ కోడ్లను రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేయటానికి ముమ్మర ప్రయత్నం చేస్తున్న కేంద్ర పాలకుల విధానాలను వ్యతిరేకిస్తూ నవంబర్ 26వ తారీకున జిల్లా కేంద్రాలలో జరుగు కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

## ముధోల్ గ్రామపంచాయతీని తనిఖీ చేసిన డీఎల్పీఓ



**ముధోల్:నవంబర్ 20:తెలంగాణ సేన న్యూస్.** :నిర్మల్ జిల్లా :ముధోల్ మేజర్ గ్రామ పంచాయతీనీ తనిఖీ చేశారు. అంతకుముందు గ్రామపంచాయతీలో గల పలు రికార్డులను తనిఖీ చేసి గ్రామపంచాయతీలో నెలకొన్న పెండింగ్ బిల్లులను వెంటనే వసూలు చేయాలని అధికారులకు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు తో పాటు గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలు మురికి కాలువలు చెత్త చెత్తారని ఎప్పటికప్పుడు శుభ్రపరచలని అధికారులకు హెచ్చరించారు. ఈ సందర్భంగా తనిఖీలు భాగంగా వచ్చిన డీఎల్పీఓ లక్ష్మణ్ కు ఘనంగా సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గడ్డం సుభాష్, ముధోల్ గ్రామ బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి గుంజలోల్ల నారాయణ, మాజీ వార్డ్ సభ్యులు అజీజ్, ఎంపీఓ శివకుమార్, పంచాయతీ సెక్రెటరీ అన్వర్ అలీ, సిబ్బంది,అమృత్, తదితరులు పాల్గొన్నారు.

## భారత్ బచావో కరపత్రం ఆవిష్కరణ



**గద్వాల, తెలంగాణ సేన న్యూస్:** గద్వాలలో భారత్ బచావో కరపత్రం రిలీజ్ చేయడం జరిగింది పాల్గొన్నవారు తెలంగాణ రైతంగా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి గోపాల్ సి ఎల్ సి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సుభాన్ రైతాంగ సమితి జిల్లా అధ్యక్షుడు కాజా రైతులు రంగన్న సవరణ కిష్టన్న రాములు తదితరులు పాల్గొన్నారు.

# బంగాళాఖాతంలో మళ్లీ అల్పపీడనం!



- రాబోయే రోజుల్లో మరింత పెరగనున్న చలి

22న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం

- 24 నాటికి వాయుగుండంగా మారే ఛాన్స్

- కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా రెండు నుండి మూడు డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని వెల్లడి

**తెలంగాణసేన :** ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఈ నెల 22న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. తదుపరి 48 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదులుతూ మరింత బలపడి ఈ నెల 24 నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. కొన్ని ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతల కన్నా తక్కువ : రాబోయే 48 గంటల్లో ఈ వాయుగుండం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి మరింత బలపడి నైరుతి బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉన్నట్లు తెలిపింది. రాగల రెండు రోజులు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా రెండు నుండి మూడు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది.

రాష్ట్రం మొత్తం చలితో గజగజ : కొద్దిరోజులుగా సాయంత్రం 5 గంటలు అయ్యిందంటే చాలు రాష్ట్రం మొత్తం చలితో గజగజా వణికిపోతోంది. ఉదయం 9 గంటలైనా ఆ ప్రభావం కొనసాగుతూనే ఉంది. రాత్రి నుంచి ఉదయం వరకు చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోతున్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలోని కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 7 డిగ్రీల సెల్సియస్, సంగారెడ్డి 7.1, ఆదిలాబాద్ 7.7, వికారాబాద్ 8.1, రంగారెడ్డి 8.2, కామారెడ్డి 8.5, సిద్దిపేట 8.6, నిజామాబాద్ 8.9, జగిత్యాల 9, మెదక్ 9.3, నిర్మల్ 9.4, మహబూబ్‌నగర్ జిల్లాల్లో 9.9 డిగ్రీల సెల్సియస్‌ల వరకు నమోదవుతున్నాయి.

ఈదురుగాలులు వీస్తుండటంతో చలి తీవ్రత : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గత పది రోజులుగా చలి తీవ్రత ఉధృతంగా కొనసాగుతుండగా బుధవారం మరింత అధికమైంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాత్రి పూట కనిష్ఠ ఉష్ణోగ్రతలు 8 డిగ్రీల సెల్సియస్‌కు చేరగా మిగిలిన జిల్లాల్లో కూడా దాదాపు అదే పరిస్థితి ఉంది. గరిష్ఠ పగటి ఉష్ణోగ్రతలు కూడా 27.5 డిగ్రీల సెల్సియస్‌కు తగ్గటంతో పొద్దంతా కాస్తా చలితో కూడిన వాతావరణం ఉంటోంది. ఉష్ణోగ్రతల తగ్గుదలకు తోడుగా ఈదురుగాలులు వీస్తుండటంతో ప్రజలు చలి ప్రభావానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

గాలిలో పెరిగిన తేమ శాతం : అధిక వర్షాలతో నేలలు చిత్తడిగా మారి గాలిలోని తేమశాతం పెరగటం, ఉత్తర భారతదేశం నుంచి చలి గాలులు వీస్తుండటం, వాతావరణ మార్పుల ప్రభావంతో నవంబరు మాసంలో సాధారణం కన్నా 2 నుంచి 6 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతున్నట్లు శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. సాధారణంగా డిసెంబరు నెలలో చలి అధికంగా ఉంటుంది. కానీ ఈ సీజన్‌లో మాత్రం నవంబరు నెల నుంచే చలి పంజా విసరుతోంది. భౌగోళిక పరిస్థితి వల్ల : తెలంగాణలో శీతల గాలుల తీవ్రత ఎక్కువగా ఉండడానికి అనేక రకాల కారణాలు ఉన్నాయి. ఇందులో ప్రధానమైంది తెలంగాణకు ఉన్న ప్రత్యేకమైన భౌగోళిక పరిస్థితి. ఏపీతో పోలిస్తే తెలంగాణ ఉత్తర, మధ్య భారతదేశానికి కొంచెం దగ్గరగా ఉంటుంది. ఇటీవల ఆ ప్రాంతాల్లో అధిక పీడనం ఏర్పడింది. దాని వల్ల అక్కడి నుంచి చల్లని, పొడి గాలులు దక్కన్ పీఠభూమిపై ఉన్న తెలంగాణ రాష్ట్రం వైపుగా వీస్తున్నాయి. దీంతో చలి తీవ్రత పెరిగింది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శుక్రవారం 21 - 11 - 2025

# సీబీఐ కోర్టుకు హాజరైన వైఎస్ జగన్

**వైఎస్సార్సీపీ కార్యకర్తల హల్‌చల్**

**నాంపల్లి సీబీఐ కోర్టు వద్ద వైఎస్సార్సీపీ కార్యకర్తల హల్‌చల్**

**బేగంపేటలోనూ భారీగా ట్రాఫిక్‌జామ్**



అక్రమాస్తుల కేసులో వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ సీబీఐ ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. న్యాయమూర్తి ఎదుట విచారణకు వచ్చారు. విజయవాడ నుంచి బేగంపేట ఎయిర్‌పోర్టుకు వచ్చి అక్కడి నుంచి నాంపల్లిలోని కోర్టుకు ఆయన చేరుకున్నారు. మరోవైపు వైఎస్సార్సీపీ నేత పేర్ని నాని, మరో ముగ్గురు నేతలను కోర్టు లోపలికి పోలీసులు అనుమతించలేదు. దీంతో వారు గేట్ వద్దే ఆగిపోయారు. ఈ కేసులో 2013 సెప్టెంబర్ నుంచి జగన్ బెయిల్‌పై ఉన్నారు. ఇప్పుడు కూడా వ్యక్తిగత హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరగా సీబీఐ తీవ్రంగా వ్యతిరేకించింది. ఆరేళ్లుగా జగన్ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరు కావడం లేదని, ఈ కేసుల్లో డిశ్చార్జి పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతున్నందున ప్రత్యక్షంగా హాజరవ్వాలని సీబీఐ తెలిపింది. దీంతో ఈ నెల 21లోగా వ్యక్తిగతంగా హాజరవ్వాలని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఒకరోజు ముందే ఆయన కోర్టుకు హాజరయ్యారు.

**రోడ్డుపై నినాదాలు :** జగన్ నాంపల్లిలోని సీబీఐ కోర్టుకు హాజరుతో అక్కడికి చేరుకున్న వైఎస్సార్సీపీ కార్యకర్తలు అత్యుత్సాహం ప్రదర్శించారు. కోర్టు సమీపంలో రోడ్డుపై గుంపులుగా చేరి నినాదాలు చేశారు. '2029లో రప్పా రప్పా' అంటూ రాసి ఉన్న బ్యానర్లు ప్రదర్శించారు. వైఎస్సార్సీపీ శ్రేణుల హల్‌చల్‌తో ఆ మార్గంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. అంతకుముందు బేగంపేట ఎయిర్‌పోర్టు వద్దకు ఆయన చేరుకోవడంతో పెద్దఎత్తున వైఎస్సార్సీపీ కార్యకర్తలు అక్కడ హల్‌చల్ చేశారు. దీంతో బేగంపేటలో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. దీంతో పలువురు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. అనంతరం పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. అంతకుముందు వైఎస్సార్సీపీ కార్యకర్తలు విమానాశ్రయంలోకి ప్రవేశించేందుకు ఒకేసారి యత్నించడంతో పోలీసులు లాఠీఛార్జ్ చేశారు.

**విధిలేక నేడు కోర్టుకు :** సీబీఐ కోర్టు అనుమతితో గత నెల జగన్ యూరప్ పర్యటనకు వెళ్లారు. తిరిగి వచ్చాక కోర్టు ఎదుట హాజరుకావాలని న్యాయస్థానం షరతు విధించింది. యూరప్ నుంచి తిరిగి వచ్చిన జగన్ వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని లేదా ఆన్ లైన్ ద్వారా హాజరు అయ్యేందుకు అనుమతి ఇవ్వాలని సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సీబీఐ అధికారులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అక్రమాస్తుల కేసులో జగన్ ఆరేళ్లుగా కోర్టుకు హాజరు కావడం లేదని సీబీఐ పీపీ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ కేసుల్లో డిశ్చార్జ్ పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతున్నందును జగన్ హాజరు అయ్యేలా ఆదేశించాలని కోర్టును కోరారు. సీబీఐ వాదనను పరిగణలోకి తీసుకున్న సీబీఐ కోర్టు నవంబర్ 21వ తేదీ లోపు నేరుగా విచారణకు రావాలని ఆదేశించింది. దీంతో జగన్ విధిలేని పరిస్థితుల్లో ఇవాళ కోర్టుకు హాజరయ్యారు.

# ఐఈడీ, ల్యాండ్‌మైన్ తయారీలో దిట్ట

**ఎదురుకాల్పుల్లో టెక్ శంకర్ మృతి**

**దేశవ్యాప్తంగా మావోయిస్టులు వాడే బాంబులన్నింటిలోనూ ముద్ర**

**అగ్ర నేత హిడ్మా జరిపిన దాడులు, ఆపరేషన్లు అన్నింటిలో సాంకేతిక పాత్రధారిగా శంకర్**



మావోయిస్టు పార్టీ ఆంధ్ర-ఒడిశా బోర్డర్ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు, పార్టీ టెక్నికల్ టీమ్‌కు ఇన్‌ఛార్జి, ఇంప్రువైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్‌లు, మందు పాతరల తయారీలో దిట్ట. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలోని జీఎంవలస వద్ద బుధవారం జరిగిన ఎదురుకాల్పుల్లో మృతి చెందిన మెట్టూరు జోగారావు ఎలియాస్ టెక్ శంకర్ ఎలియాస్ బాబు పరిచయమిది. కొన్ని ఏళ్లలో దేశ వ్యాప్తంగా మావోయిస్టులు అమర్చిన అనేక ల్యాండ్‌మైన్లు, ఐఈడీల తయారీలో కీలక భాగస్వామిగా మంగళవారం ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన అగ్ర నేత హిడ్మా జరిపిన దాడులు, ఆపరేషన్లు అన్నింటిలో సాంకేతిక పాత్రధారిగా శంకర్ వ్యవహరించారు. ఏవోబీలో సుదీర్ఘకాలం పాటు శంకర్ పని చేశారు. ఆ తర్వాత ఛత్తీస్‌గఢ్‌లోని మాడ్ ప్రాంతానికి వెళ్లారు. ఈ సంవత్సరం జూన్‌లో ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గాజర్ల రవి ఎలియాస్ ఉదయ్ మరణించిన తర్వాత ఏవోబీలో మావోయిస్టు పార్టీ పునర్నిర్మాణానికి టెక్ శంకర్ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. కేంద్ర కమిటీ తరఫున ఏవోబీ బాధ్యతలు చూస్తున్నారు. అలాంటి వ్యక్తి ఎన్‌కౌంటర్‌లో మృతి చెందటం పార్టీకి కోలుకోలేని దెబ్బ.

**పదో తరగతి చదివి - పీపుల్స్‌వార్‌లో చేరి :**

మెట్టూరు జోగారావు (51) స్వస్థలం శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలం బాతుపురం గ్రామం.

పదో తరగతి వరకూ జోగారావు చదువుకున్నారు. 1988-89 మధ్య కాలంలో రాడికల్ విద్యార్థి సంఘంలో చేరారు. అప్పట్లో ఉద్దానం ప్రాంతంలో పీపుల్స్‌వార్ దళంలో కమాండర్‌గా పని చేస్తున్న సుధ పిలుపు మేరకు ఆ పార్టీలో చేరి, అజ్ఞాతంలోకి వెళ్లారు.

1992లో ఎంపల్లిగర్రు ప్రాంతంలో బాంబు పేలుడులో పీపుల్స్‌వార్ దళ సభ్యులు 4 గురు గాయపడ్డారు. వారిని విశాఖలోని కేజీహెచ్‌కి తరలించటంలో జోగారావు క్రియాశీలకంగా వ్యవహరించారు.

ఈ వ్యవహారంలో శంకర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. జైలు నుంచి విడుదల అయిన తర్వాత తిరిగి దళంలో చేరి, మందస మండలం రట్టి గ్రామంలో భూస్వామి పులారి లచ్చయ్యను హత్య చేశారు.

30 ఏళ్ల కిందట ఒంగోలు ఎంపీ మాగుంట సుబ్బరామిరెడ్డిని కాల్చి చంపిన కేసులో జోగారావు కీలక పాత్రధారి. అరకు మాజీ ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, సివేరి సోమల హత్యలోనూ కీలక పాత్ర.

36 సంవత్సరాలుగా అజ్ఞాతంలో ఉన్న జోగారావు భద్రతా బలగాలపై జరిగిన అనేక దాడుల కేసుల్లో నిందితుడు.

తొలుత మహేంద్రగిరి దళంలో పని చేశారు. తర్వాత శ్రీకాకుళం డివిజన్ సభ్యుడిగా, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలో పని చేశారు.

కొప్రడంగి ఎన్‌కౌంటర్ నుంచి త్రుటిలో తప్పించుకున్నారు. అనంతరం ఏవోబీకి బదిలీ అయ్యారు. అక్కడ నుంచి అంచెలంచెలుగా ఎదిగారు.

22 కేసులు - రూ.20 లక్షల రివార్డు: జోగారావు ఎక్కువ కాలం ఏవోబీలోనే పని చేశారు. కొన్ని ఏళ్ల పాటు ఛత్తీస్‌గఢ్‌లోని మాడ్ ప్రాంతానికి వెళ్లి అక్కడ పార్టీ బాధ్యతలు నిర్వహించారు. ఆయనపై ఏపీలో 22కు పైగా కేసులు ఉన్నాయి. వీటిలో అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోనే 19 కేసులు ఉండగా, శ్రీకాకుళం జిల్లా మందస పోలీస్‌స్టేషన్‌లో మరో 3 కేసులు ఉన్నాయి. అలాగే ఆయనపై రూ.20 లక్షల రివార్డు ఉంది.

# విశాఖ కార్ల షోరూమ్‌లో అగ్నిప్రమాదం

**ఎగసిపడిన మంటలు**

**మంటల ధాటికి 2 కార్లు దగ్ధం, పాక్షికంగా దగ్ధమైన 2 కార్లు**

**నాలుగు ఫైరింజన్లతో మంటలార్పిన అగ్నిమాపక సిబ్బంది**




విశాఖ మద్దిలపాలెంలోని ఓ కార్ల షోరూమ్‌లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. మంటల ధాటికి 2 కార్లు దగ్ధమయ్యాయి, మరో రెండు కార్లు పాక్షికంగా దగ్ధమయ్యాయి. నాలుగు ఫైరింజన్లతో అగ్నిమాపక సిబ్బంది మంటలార్పారు. మద్దిలపాలెం నుంచి ఇసుకతోటకు వెళ్లే జాతీయ రహదారి సమీపంలో వంశీ ఫంక్షన్ హాల్ కింద ఈ కార్ల షోరూమ్ ఉంది. ఐదంతస్తుల భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో విద్యుదాఘాతం కారణంగా ఈ ప్రమాదం జరిగింది.

**తుక్కు దుకాణంలో అగ్నిప్రమాదం:** విశాఖలోని మధురవాడ ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగింది. స్థానిక కొమ్మాది సమీపంలోని దేవిమెట్ట ప్రాంతంలో ఉన్న ఓ తుక్కు దుకాణంలో అకస్మాత్తుగా మంటలు ఎగసి పడ్డాయి. ఇవి అక్కడి ప్లాస్టిక్ వస్తువులకు అంటుకోవడంతో మంటల తీవ్రత పెరిగింది. దీంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగలు అలముకున్నాయి. స్థానికులు భయాందోళనకు గురయ్యారు. దసమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలికి చేరుకున్నారు. ఎగసిపడుతున్న అగ్నికీలలను అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. పీఎం పాలెం పోలీసులు పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. తుక్కు దుకాణాన్ని మధురవాడ ప్రియదర్శిని కాలనీకి చెందిన శామ్యూల్ అనే వ్యక్తి నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. విశాఖ ఇసుకతోటలో ఓ బహులంతస్తుల భవనంలో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ భవనంలోని ఒక ప్రముఖ కార్ల షోరూమ్‌లో మండల వ్యాపించాయి. ఉదయం 6 గంటల ప్రాంతంలో భవనం నుండి దట్టమైన పొగ రావడంతో స్థానికులు ,భవన వాచ్మెన్ అప్రమత్తమయ్యారు. వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. హుటా హుటిన సంఘటన ప్రాంతానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది, సుమారు మూడు గంటల పైగా కష్టపడి మంటల్ని అదుపు చేశారు. 'సుమారు ఉదయం 7 గంటల సమయంలో సమాచారం అందింది. వెంటనే విశాఖపట్నం అగ్నిమాపక సిబ్బంది ప్రమాదం జరిగిన ప్రదేశానికి వచ్చారు. ప్రమాద తీవ్రత బట్టి ఇతర ఫైర్ స్టేషన్లకి సమాచారం ఇచ్చాం. సుమారు 7 అగ్నిమాపక వాహనాలను ఏర్పాటు చేశాం. పరిస్థితిని అదుపులోకి తీసుకున్నాం.' - రేణుకయ్య విశాఖ జిల్లా ఫైర్ అధికారిమంటలు వ్యాపించిన భవనంలో కార్ల షోరూం ఉండటం కార్ల మరమ్మతు నిమిత్తం వినియోగించిన వ్యర్థ పదార్థాలు ఉండడం మంటలు వ్యాప్తికి దోహదపడ్డాయని అగ్నిమాపక శాఖ అధికారులు అంటున్నారు. సెల్లార్‌లో ప్రమాదం జరగడం వల్ల ఫైర్ ఫైటింగ్ కి ప్రతికూల వాతావరణం ఇబ్బంది పెట్టిందని చెప్పారు. ప్రమాదం జరిగిన భవనంలో ఒక జిమ్ ఉండడం ఆ సమయంలో పదిమంది జిమ్ములో ఇరుక్కుపోవడంతో జిమ్ములోని సామాగ్రితో అద్దాలు బద్దలు కొట్టి వారిని బయటికి తీసుకొచ్చినట్టుగా ఫైర్ అధికారులు చెప్తున్నారు. సుమారుగా 14గు పైగా అగ్నిమాపక శాఖ వాహనాలు ఈ ఫైర్ ఫైటింగ్ లో పాల్గొన్నాయి. విద్యుత్ ఘాతం వల్ల ప్రమాదం జరిగింది, అనడంతో ఈపీడీసీఎల్ అధికారులు ప్రమాదం జరిగిన భవనాన్ని పరిశీలించారు. ఈ ప్రమాదంతో నగరంలోని భవనందారులు జాగ్రత్తలు తీసుకోవాలని. ఫైటింగ్ పరికరాలతో ఉంచుకోవడం భవనాల్లో వ్యర్థ పదార్థాలని పోగు చేసి ఉంచడం లాంటి ప్రక్రియలు చేయకూడదని హెచ్చరిస్తున్నారు. 'భవనంలో నుంచి దట్టమైన పొగలు రావడంతో స్థానికులను అప్రమత్త చేశాం. జిమ్‌లో ఉన్న వారు భయాందోళనలో ఉండడంతో ఏం చేయాలో తెలియని పరిస్థితిలో ఉన్నారు. వారిని డంబుల్స్‌తో అద్దాలను పగ్గాలగొట్టామని చెప్పాం. దాంతో భవనంలో లోపల వ్యాపించి ఉన్న దట్టమైన పొగ బయటకు వచ్చింది.' - వరప్రసాద్ విశాఖ నగర ఫైర్ అధికారి

# ఒకేసారి 130 మందికి ప్రమోషన్లు

**రేవంత్ సర్కార్ కీలక ఉత్తర్వులు**

**పంచాయతీ రాజ్ శాఖలో ఉద్యోగులకు పదోన్నతులు**

**ఏడేళ్ల తర్వాత కార్యదర్శులకు సూపరింటెండెంట్లుగా ప్రమోషన్**

**ఒకేసారి 130 మంది సీనియర్ అసిస్టెంట్లకు పదోన్నతి**

**ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగ సంఘాల హర్షం**

**ఔట్ సోర్సింగ్ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని వినతి**

తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులకు శుభవార్త అందించింది. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల ఫైల్‌కు మోక్షం కల్పిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో సుమారు 140 మందికి పైగా ఉద్యోగులకు ప్రయోజనం చేకూరింది. వివరాల్లోకి వెళితే.. రాష్ట్రంలోని గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శులకు సూపరింటెండెంట్లుగా పదోన్నతి కల్పించారు. 2018 కంటే ముందు ప్రమోషన్ పొందిన వారికి 10 శాతం కోటా కింద ఇప్పుడు సూపరింటెండెంట్లుగా అవకాశం ఇచ్చారు. రాష్ట్రంలోని రెండు మల్టీ జోన్ల పరిధిలో అర్హులైన 9 మందికి పదోన్నతి కల్పిస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి (పీఆర్, ఆర్డీ) శాఖ డైరెక్టర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే, పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్న 130 మందికి పైగా సీనియర్ అసిస్టెంట్లకు ఒకేసారి సూపరింటెండెంట్లుగా ప్రమోషన్ కల్పించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సంబంధిత మంత్రులకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఇదిలా ఉండగా.. రాష్ట్రంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్యదర్శులను వెంటనే క్రమబద్ధీకరించాలని పంచాయతీ సెక్రటరీ అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు పీఆర్, ఆర్డీ డైరెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించగా, ఆయన సానుకూలంగా స్పందించినట్లు అసోసియేషన్ నేతలు తెలిపారు.

# ఆధార్ కార్డు చూపాలి, ఫొటో దిగాలి

**ఇందిరమ్మ చీరల పంపిణీ మార్గదర్శకాలు**

**ఇందిరమ్మ చీరల పంపిణీకి మార్గదర్శకాలు జారీ చేసిన పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)**

**పెన్షనర్ల ముఖ గుర్తింపు యాప్ చీరల పంపిణీలో వినియోగం**

**ఆధార్ చూపించాలనే నిబంధన**



ఇందిరమ్మ చీరల పంపిణీకి పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) బుధవారం మార్గదర్శకాలు జారీ చేసింది. మండల స్థాయిలో ప్రారంభ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం గ్రామాల్లో పంపిణీ చేపట్టాలని నిర్దేశించింది. ప్రతి మండలంలో సబ్‌కలెక్టర్ లేదా ఆర్డీవోలు పర్యవేక్షణ అధికారులుగా ఉంటారు. చీరల పంపిణీ సందర్భంగా మహిళలు ఆధార్ కార్డు చూపాలి. చీరను తీసుకున్నట్లు ఫొటో దిగాలి. పెన్షనర్లు ముఖగుర్తింపు కోసం వినియోగిస్తున్న యాప్‌ను పంపిణీలో వినియోగిస్తారు. మహిళా సంఘాల సభ్యులకు ఆధార్ నంబర్‌తో యాప్‌లో ఫొటో తీసుకుని చీరలు పంపిణీ చేస్తారు. సభ్యులు కాని పక్షంలో సభ్యత్వాన్ని నమోదు చేసుకున్న తర్వాత అందిస్తారు. చీరల పంపిణీపై రోజువారీగా నివేదికలను సెర్ప్ ప్రధాన కార్యాలయానికి జిల్లా కలెక్టర్లు పంపించాలి.

**18 ఏళ్లు దాటినవారందరికీ చీరలు :** మహిళా సంఘాల ద్వారా ఇంటింటికి తిరిగి బొట్టు పెట్టి చీరలు పంపిణీ చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క సూచనలకు అనుగుణంగా సెర్ప్ ఆదేశాలు జారీ చేసింది. 18 ఏళ్లు దాటినవారందరికీ చీరలు అందిస్తారు. 15 నుంచి 18 ఏళ్లలోపు వారికి సల్వార్ కమీజ్‌లు లేదా లంగావోణీ వంటివి పంపిణీ చేయాలని సెర్ప్ యోచిస్తోంది. ప్రభుత్వ అనుమతితో తుది నిర్ణయం తీసుకోనుంది.

**మెప్మా ఎండీగా దివ్యా దేవరాజన్ :** రాష్ట్రంలో కోటి మంది మహిళలను స్వయం సహాయక సంఘాల్లో చేర్చేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో పురపాలక పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)ను విలీనం చేసింది. రెండు విభాగాల్లోని సంఘాలను ఏకం చేసేందుకు వీలుగా సెర్ప్ సీఈవో దివ్యా దేవరాజన్‌ను మెప్మా ఎండీగా నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.

**ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి :** ఇందిరమ్మ చీరల పంపిణీని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. పలువురు మహిళలకు చీరలను ఆయన పంపిణీ చేశారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా అంతకుముందు నెక్లెస్ రోడ్‌లో ఆమె విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పంపిణీని మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని చెప్పారు. ఇందుకు నియోజకవర్గాలనికి ఒక ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. మహిళలు పెట్రోల్ బంకులు నిర్వహించుకునేలా ప్రోత్సహించామన్నారు. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలను యజమానులను చేశామని చెప్పారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

**కోటి మందికి చీరలు పంపిణీ :** ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామన్నారు. రాజకీయాల్లోనూ తగిన ప్రాధాన్యతనిస్తున్నామని వెల్లడించారు. మహిళలకు చీరలు పంపిణీ చేసి వారి వివరాలు సేకరిచాలని ఆదేశించారు. దీని ద్వారా భవిష్యత్తులో సంక్షేమ పథకాలు వర్తిస్తాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది మహిళలకు, మున్సిపాలిటీల్లో 35 లక్షల మంది మహిళలకు మెత్తంగా కోటి మందికి చీరలు పంపిణీ చేస్తామని వివరించారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే మా లక్ష్యం : ఇందిరాగాంధీ చేసిన అభివృద్ధి బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దేశ ప్రగతి, పేదల అభ్యున్నతి కోసం ప్రాణాలను అర్పించిన మహనీయురాలు ఇందిరాగాంధీ అని ఆమెను కొనియాడారు.

# ఐ బొమ్మ రవిని మించిన దళారులు ఇంకెందరో

**నేరస్థులకు వేదికగా మారిన టెలిగ్రామ్ యాప్**

**పోలీసులకు సవాల్‌గా మారిన లింకుల ఛేదన**

**ఆరేళ్లుగా 21 వేల సినిమాలు పైరసీ**




ఏజెంట్లకు కమీషన్ ఆశచూపి చిత్రీకరించిన పైరసీ సినిమాలను కొనుగోలు చేసిన ఇమంది రవి

సినిమా అంటేనే ప్రేక్షకుడిని సరికొత్త వినోదాన్ని అందిస్తోంది. ఒకప్పుడు సినీ ప్రియులు థియేటర్లకు వెళ్లి తన అభిమాన హీరో సినిమాను విజిల్స్, కేకలతో ఎంతో ఆనందంగా గడిపేవాడు. కానీ ఇదంతా కరోనాకు ముందు మాట. ఇప్పుడు ఓటీటీ వేదికలు అంటూ ఆన్‌లైన్‌లోనే ఇంటి వద్దే సినిమాను స్మార్ట్‌ఫోన్‌లో చూసేసుకుంటున్నాం. కానీ ఇప్పుడు మారుతున్న టెక్నాలజీతో సినిమా విడుదలకు రెండు రోజుల ముందుగానే హెచ్‌డీ ప్రింట్ వెబ్‌సైట్‌లో దర్శనం ఇస్తోంది. థియేటర్‌కు వెళ్లేందుకు సిద్ధమైన ప్రేక్షకులు ఇంట్లోనే ఉంటూ సినిమాను వీక్షించేస్తున్నారు. దీనంతటికీ ప్రధాన కారణం పైరసీ ముఠానే.

**6 ఏళ్లుగా 21 వేల సినిమాలు పైరసీ :** ఐబొమ్మ నిర్వాహకుడు రవి ఆరేళ్లుగా 21 వేల సినిమాలు పైరసీ చేశాడు. ఇప్పుడు పోలీసులు అతడిని అరెస్టు చేశారు. కానీ అతడి అరెస్టు మూలంగా పైరసీ ఆగిపోతుందని తాము కూడా భావించట్లేదని పోలీసులే చెబుతున్నారు. దేశవ్యాప్తంగా అతడిలాంటి వారు వేలల్లో ఉన్నారని విశ్లేషిస్తున్నారు. తమిళనాడు అడ్డాగా సుమారు 100 మంది దక్షిణాది సినిమాలను థియేటర్లలో రికార్డు చేసి వెబ్‌సైట్లకు విక్రయిస్తున్నారని గుర్తించారు. ఇప్పటికే పైరసీ కట్టడిలో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు 9 మందిని అరెస్టు చేశారు. ఇదే చొరవను మిగిలిన రాష్ట్రాల్లో చూపగలిగితే ఈ మహమ్మారి నుంచి బయటపడతామనే అభిప్రాయం కలుగుతుందన్నారు. అలాగే సినిమా, ఓటీటీ వేదికల సర్వర్లలోని సాంకేతిక లోపాలను సరిదిద్దుకోలేనంత వరకు పైరసీని కట్టడి చేయడం అసాధ్యమని పోలీసులు తేల్చి చెప్పారు. హైదరాబాద్‌కు చెందిన జానా కిరణ్‌కుమార్ మల్టీప్లెక్స్‌లో మధ్య సీటు రిజర్వ్ చేసుకునేవాడు. పాప్‌కార్న్ ప్యాకెట్ మధ్యలో సెల్‌ఫోన్ ఉంచి యాప్ సహాయంతో కొత్త సినిమాలు చిత్రీకరించేవాడు. ఇలా 40 సినిమాలు పైరసీ చేసి టెలిగ్రామ్ యాప్ ద్వారా విక్రయించి క్రిప్టో కరెన్సీ రూపంలో కమీషన్ తీసుకునేవాడు. తమిళనాడుకు చెందిన రాజ్ అమలదాస్ 2020 నుంచి తమిల్‌బ్లాస్టర్.నెట్, ఐటెమ్ బ్లాస్టర్స్. వైన్ పేర్లతో నాలుగు వెబ్‌సైట్లను నిర్వహిస్తున్నాడు. సోషల్ మీడియాల్లో నిరుద్యోగులు, విద్యార్థులను ఆకట్టుకొనేవాడు. కమీషన్‌కు ఆశపడిన వారికి ఆన్‌లైన్‌లో థియేటర్లలో సినిమాల చిత్రీకరించటంపై ట్రైనింగ్ ఇచ్చేవాడు. మొబైల్ స్విచ్ఛాఫ్ చేసినా సినిమా రికార్డయ్యేలా వారి ఫోన్లలో యాప్‌ను డౌన్‌లోడ్ చేయించేవాడు. ఆ తర్వాత పైరసీ ద్వారా ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్‌ల ఆపరేటర్ల నుంచి ప్రతి నెల రూ.8-9 లక్షలు సంపాదించేవాడు. బిహార్‌కు చెందిన కుర్రాడు అశ్విన్‌కుమార్ తన గదినే పైరసీ సెంటర్‌గా మార్చుకున్నాడు. యూట్యూబ్‌లో హ్యాకింగ్ పాఠాలు నేర్చుకొని కొత్త సినిమాల విడుదలకు ముందే వాటిని భద్రపరిచే సర్వర్లలోకి బగ్ పంపి హెచ్‌డీ క్వాలిటీలో డౌన్‌లోడ్ చేసేవాడు. ఇతడు అరెస్టయ్యే నాటి వరకు 120 సినిమాలను పైరసీ చేసి వెబ్‌సైట్‌లకు విక్రయించాడు. ప్రభుత్వ, ప్రైవేటు వెబ్‌సైట్ల ద్వారా చోరీ చేసిన డేటాను డార్క్‌వెబ్‌లో ఉంచి అమ్మాడు. ప్రభుత్వ వెబ్‌సైట్లనూ ఆధీనంలోకి తెచ్చుకున్నాడు. ఇమంది రవి పైరసీ సినిమాల కోసం రెండు పద్ధతులు అనుసరించాడు. సామాజిక మాధ్యమాల్లో ఐబొమ్మ, బప్పం ప్రకటనలు ఇచ్చినప్పుడు తనను సంప్రదించిన ఏజెంట్లకు కమీషన్ ఆశచూపి థియేటర్లలో మొబైల్‌తో చిత్రీకరించిన పైరసీ సినిమాలను కొనుగోలు చేసేవాడు.

**గేమింగ్ యాప్‌ల చేతిలో కీలుబొమ్మలు :** సినిమాలు పైరసీ చేసిన నిందితులు ఆన్‌లైన్‌గేమింగ్, బెట్టింగ్ యాప్‌ల చేతిలో కీలుబొమ్మలుగా మారినట్టు నగర సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. వారికి ఉచిత సినిమాల ఆశచూపి వ్యక్తిగత సమాచారం సేకరిస్తున్నారు. బెట్టింగ్ యాప్‌ల ప్రచారానికి వెబ్‌సైట్లను వేదికగా మార్చుతున్నారు. సింగపూర్, చైనా, మలేషియా, కంబోడియా దేశాలను కేంద్రంగా చేసుకొని గేమింగ్, బెట్టింగ్ యాప్‌ల కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్టు పోలీసులు నిర్ధారించారు. ఈ యాప్ల మాయలో పడి 45 కోట్ల మంది దేశ ప్రజలు ఏడాదికి రూ.20 వేల కోట్లు నష్టపోతున్నట్టు ప్రభుత్వ అంచనా. కోట్లాది మంది వ్యక్తిగత సమాచారం సైబర్ నేరస్థులకు చేరుతోంది. సైబర్‌నేరాలు, పైరసీ సినిమాలు, క్రిప్టో కరెన్సీ, డ్రగ్స్ సరఫరా, మనీలాండరింగ్? వంటి చీకటి కార్యకలాపాలకు టెలిగ్రామ్ యాప్ వేదికగా మారింది. నగరంలో నమోదవుతున్న ఈ నేరాల్లో అధికశాతం బాధితులు తాము టెలిగ్రామ్ ద్వారానే లావాదేవీలు నిర్వహిస్తున్నట్టు ఫిర్యాదులో పేర్కొంటున్నారు. కొన్ని కేసుల్లో వివరాల కోసం ఈ యాప్ నిర్వాహకులను సంప్రదించిన పోలీసులకు తిరస్కారమే ఎదురైంది. ఇటీవల సినిమా పైరసీ రాకెట్‌లో ఈ యాప్ కీలకమని గుర్తించటంతో సజ్జనార్ సీరియస్‌గా తీసుకున్నారు.

# మాన్‌సూన్.. మసాలా! సుగంధ ద్రవ్యాలు..




ఆహార పదార్థాలకు అద్భుతమైన రుచిని అందిస్తాయి. ఘాటైన వాసనలతో వంటలను పరిమళ భరితంగా మార్చేస్తాయి. సుగంధ ద్రవ్యాలు.. ఆహార పదార్థాలకు అద్భుతమైన రుచిని అందిస్తాయి. ఘాటైన వాసనలతో వంటలను పరిమళ భరితంగా మార్చేస్తాయి. అంతేకాదు.. ఆరోగ్యాన్ని కాపాడటంలోనూ ఇవి ముందుంటాయి. అయితే, మాన్‌సూన్ సీజన్‌లో.. మసాలా దినుసులు త్వరగా పాడవుతాయి. వర్షాకాలపు తేమతో.. సుగంధాన్ని కోల్పోయి పనికిరాకుండా పోతాయి. అలా కాకుండా ఉండాలంటే.. ఈ చిట్కాలుఎంతగానో ఉప యోగపడతాయి. వర్షాకాలంలో గాలిలో తేమ పెరుగుతుంది. దాంతో మసాలా పొడులు ముద్దగా అయిపోతాయి. ఇతర దినుసులు, సుగంధ ద్రవ్యాలపై బూజు, ఫంగస్ లాంటివి పెరుగుతాయి. అందుకే.. నిల్వ చేయడానికి ముందే సుగంధ ద్రవ్యాలను కొద్దిగా వేయించాలి. దీనివల్ల వాటిల్లో తేమ తగ్గిపోతుంది. నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. అంతేకాదు, ఈ సింపుల్ డ్రై రోస్టింగ్‌తో అవి మరింత రుచికరంగా మారుతాయి. తేమ వల్ల ఇనుప డబ్బాలు తుప్పు పడుతుంటాయి. వాటిలో నిల్వచేసిన మసాలాల్లోనూ ఈ తుప్పు కలిసిపోయి..అనారోగ్యాన్ని కలిగిస్తాయి. కాబట్టి, సుగంధ ద్రవ్యాలను గాజు పాత్రలలో నిల్వ చేయండి. గాలి చొరబడని ఎయిర్‌టైట్ కంటైనర్లను వాడండి.కిచెన్‌లో తేమ ఎక్కువగా ఉండే సింక్, వాష్ ఏరియాలకు మసాలా డబ్బాలను దూరంగా ఉంచండి. అలాగే, ఆ డబ్బాలపై సూర్యకాంతి నేరుగా పడకుండా చూసుకోండి.మసాలా దినుసులను వాడటానికి ముందు.. చేతులను శుభ్రంగా కడుక్కొని, పొడి వస్త్రంతో బాగా తుడుచుకోవాలి. లేకుంటే.. సూక్ష్మక్రిములు, బ్యాక్టీరియాతో అవి కలుషితమైపోతాయి.చాలామంది అన్ని దినుసులను ఒక్క డబ్బాలోనే నిల్వచేస్తారు. దీనివల్ల వాటి సహజసిద్ధమైన రుచి మారుతుంది. బదులుగా.. ఒక్కో దినుసును ఒక్కో డబ్బాలో నిల్వచేయండి

# అతిగా తింటే అనర్థమే! గుమ్మడి విత్తనాలు..

అనేక పోషకాలతో నిండి ఉంటాయి. ఇందులో లభించే ప్రొటీన్, ఫైబర్, మంచి కొవ్వులు, విటమిన్లు, మినరల్స్.. ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. పరిమితికి మించితే మాత్రం.. ఆరోగ్యంపై చెడు ప్రభావాలను చూపిస్తాయి. గుమ్మడి విత్తనాలు.. అనేక పోషకాలతో నిండి ఉంటాయి. ఇందులో లభించే ప్రొటీన్, ఫైబర్,మంచి కొవ్వులు, విటమిన్లు, మినరల్స్.. ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. పరిమితికి మించితే మాత్రం.. ఆరోగ్యంపై చెడు ప్రభావాలను చూపిస్తాయి.గుమ్మడి విత్తనాల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. తక్కువ మోతాదులో తీసుకుంటే జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఎక్కువైతే.. కడుపునొప్పి, గ్యాస్ సమస్యలు, మలబద్ధకం, డయేరియా లాంటివి ఇబ్బంది పెడతాయి.వీటిలో క్యాలరీలు ఎక్కువే! మోతాదుకు మించి తీసుకుంటే.. బరువు




పెరుగుతారు.కొందరిలో గుమ్మడి విత్తనాలు అలెర్జీని కలిగిస్తాయి. గొంతులో చికాకు, దగ్గుతోపాటు తలనొప్పికీ కారణం అవుతాయి. ఇంకొందరిలో చర్మంపై దద్దుర్లు కనిపిస్తాయి. ఇలాంటి లక్షణాలు కనిస్తే.. గుమ్మడి విత్తనాలను తినకపోవడమే మంచిది.లోబీపీ (హైపోటెన్షన్) ఉన్నవారు.. గుమ్మడి గింజలకు దూరం పాటించాలి. ఇందులో ఉండే యాంటి ఆక్సిడెంట్లు.. రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి. కాబట్టి, లోబీపీ వారికి మరింత ఇబ్బందిని కలిగిస్తాయి.ఇక పిల్లలకు చాలా తక్కువగా అందివ్వాలి. లేకుంటే.. కడుపునొప్పి, విరేచనాలు ఇబ్బంది పెట్టే అవకాశం ఉంటుంది. కాబట్టి, పిల్లలతోపాటు పెద్దలు కూడా.. గుమ్మడి గింజలు తీసుకునేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలి

# రోజుకు ఎన్ని గుడ్లు?

అన్ని వయసుల వారికి గుడ్డును ఆరోగ్యకరమైన ఆహారంగా పరిగణిస్తారు. ప్రొటీన్లు పుష్కలంగా ఉండే గుడ్లలో విటమిన్లు, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు కూడా సమృద్ధిగానే ఉంటాయి. అయితే, రోజుకు ఎన్ని గుడ్లు తినొచ్చు అనే విషయంలో చాలామందికి సందేహాలు ఉంటాయి.అన్ని వయసుల వారికి గుడ్డును ఆరోగ్యకరమైన ఆహారంగా పరిగణిస్తారు. ప్రొటీన్లు పుష్కలంగా ఉండే గుడ్లలో విటమిన్లు, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు కూడా సమృద్ధిగానే ఉంటాయి. అయితే, రోజుకు ఎన్ని గుడ్లు తినొచ్చు అనే విషయంలో చాలామందికి సందేహాలు ఉంటాయి. వయసు, బరువు, లింగం, శారీరక శ్రమ తదితర అంశాల మీద ఇది ఆధారపడి ఉంటుంది. అయినప్పటికీ కూడా ఎన్ని తినాలనే దానిమీద ఇప్పటి వరకైతే ఎలాంటి పరిమితులూ లేవు.

**తెల్లసొన మాత్రమే**

గుండెజబ్బుల ముప్పు ఉన్నవాళ్లు పచ్చసొన విడిచిపెట్టి తెల్లసొన మాత్రమే తినాలి. గుండె జబ్బులు, టైప్ 2 డయాబెటిస్, అధిక ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్ స్థాయిలు ఉన్నవాళ్లు మాత్రం వారానికి ఏడు (అంటే రోజుకు ఒకటి చొప్పున) గుడ్లు తినొచ్చు.ఓ మోస్తరు గుడ్డు 5 గ్రాముల ఆరోగ్యకరమైన అన్‌శాచురేటెడ్ ఫ్యాట్, 6 గ్రాముల నాణ్యమైన ప్రొటీన్, విటమిన్ డి, విటమిన్ బి, 186 మిల్లీగ్రాముల



కొలెస్ట్రాల్‌తోపాటు మెదడు పనితీరును మెరుగుపరిచే ముఖ్యమైన పదార్థం కోలిన్‌ను కలిగి ఉంటుంది. ఇక గుడ్డు పచ్చసొన విటమిన్లు, మినరల్స్, ఆరోగ్యకరమైన కొవ్వులకు గని.అవసరం ప్రధానంఇక రోజుకు ఎన్ని గుడ్లు తినాలనేది మీ ఆరోగ్యం, ఆహార అవసరాల మీద ఆధారపడి ఉంటుంది. ఆరోగ్యవంతులు రోజుకు 1 3 గుడ్లు తినొచ్చు. చురుకైన జీవనశైలి కలిగిన వాళ్లు, అథ్లెట్లు 2 4 గుడ్ల వరకు లాగించవచ్చు.ఇక స్త్రీలైతే రోజుకు 1 నుంచి 2 గుడ్లు తినడం మంచిది. గర్భధారణ సమయం, మెనోపాజ్ దశలో ఉన్నవాళ్ల ఎముకల ఆరోగ్యానికి గుడ్డులో ఉండే విటమిన్ డి సహాయకారిగా ఉంటుంది. పచ్చసొన తింటే ఐరన్, ఫోలేట్ లభిస్తాయి.



**వారంలో ఎన్ని?**

వారానికి ఏడు గుడ్లు తినడం మంచిది. కాకపోతే, టైప్ 2 డయాబెటిస్, అధిక హెచ్‌డీఎల్ (చెడు) కొలెస్ట్రాల్, గుండెజబ్బులు ఉన్నవాళ్లు మాత్రం గుడ్డు తెల్లసొననే తీసుకోవాలి. మెటబాలిక్ సిండ్రోమ్స్ ఉన్నవాళ్లయితే వారానికి 6 గుడ్ల వరకు తీసుకోవచ్చు. ఎంత ఆరోగ్యకరమైనా సరే గుడ్లను తాజా పండ్లు, కూరగాయలు, హోల్ గ్రెయిన్స్, లీన్ (తేలికపాటి) ప్రొటీన్లతో కలిపి తీసుకోవాలి. అంతేతప్ప మంచివని చెప్పి ఒక్క గుడ్ల మీదే ఆధారపడకూడదు. మితం తప్పితే అమృతమైనా విషమే అనే విషయం తెలిసిందే కదా

# నిద్రను మెరుగుపరిచే ఆహార పదార్థాలు



కొన్నిరకాల ఆహార పదార్థాలు ఆరోగ్యానికి భరోసా ఇస్తాయి. మరికొన్ని రోగాలను తగ్గిస్తే.. ఇంకొన్ని మానసిక ఉన్నతికి సాయపడతాయి. అలాగే.. నిద్రను మెరుగుపరిచే ఆహార పదార్థాలు ఉన్నాయి. కొన్నిరకాల ఆహార పదార్థాలు ఆరోగ్యానికి భరోసా ఇస్తాయి. మరికొన్ని రోగాలను తగ్గిస్తే.. ఇంకొన్ని మానసిక ఉన్నతికి సాయపడతాయి. అలాగే.. నిద్రను మెరుగుపరిచే ఆహార పదార్థాలు ఉన్నాయి. వాటిని క్రమం తప్పకుండా తీసుకుంటే.. కంటినిండా నిద్రపోవచ్చని నిపుణులు చెబుతున్నారు.చమోలీ టీ: ఈ హెర్బల్ టీ.. అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులో 'అపిజెనిన్' అనే యాంటి ఆక్సిడెంట్ ఉంటుంది. ఇది నిద్రలేమికి కారణమయ్యే మెదడులోని కొన్ని గ్రాహకాలను అడ్డుకుంటుంది. తద్వారా నిద్రలేమిని తగ్గిస్తుంది.కివీ పండ్లు: 'సెరటోనిన్' అనేది మెదడులో ఉండే ఒక రకమైన రసాయనం. ఇది నిద్ర నాణ్యతలో కీలక పాత్ర పోషిస్తుంది. పడుకునే ముందు రెండు కివీ పండ్లు తీసుకుంటే.. సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. కాబట్టి, మంచినిద్ర పడుతుంది.వాల్‌నట్స్/బాదం: వీటిలో పుష్కలంగా లభించే మెగ్నీషియం.. కండరాల సడలింపునకు సాయపడుతుంది. నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది.అరటిపండ్లు: పొటాషియం, మెగ్నీషియంతో నిండిన అరటిపండ్లు కూడా నిద్రను ప్రోత్సహిస్తాయి.చేపలు: సాల్మన్, ట్యూనా, ట్రౌట్‌లాంటి చేపల్లో విటమిన్ డి పుష్కలంగా లభిస్తుంది. ఇది నిద్రరావడాన్ని ప్రోత్సహిస్తుంది.పాలు: పడుకునే ముందు ఓ గ్లాసు గోరువెచ్చని పాలు తాగితే.. ఇట్టే నిద్రపట్టేస్తుంది. పాలు.. ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి.అదే సమయంలో.. నిద్రకోసం మరిన్ని చిట్కాలను పాటించాలి. రోజూ ఒకే సమయానికి నిద్రకు ఉపక్రమించాలి. గంట ముందే భోజనం ముగించేయాలి. రాత్రిపూట స్మార్ట్‌ఫోన్‌కు దూరంగా ఉండాలి. ఇక నిద్రకు భంగం కలిగించే కెఫీన్, ఆల్కహాల్ లాంటివాటికి దూరంగా ఉండాలి. రాత్రి భోజనం స్వల్పంగా చేయాలి.

# పిగ్మెంటేషన్‌కు చెక్!



యువతులను ఎక్కువగా వేధించే సమస్య.. పిగ్మెంటేషన్. బుగ్గలు, నుదురుపై ఏర్పడే ఈ నల్లటి మచ్చలు.. అమ్మాయిల ముఖ వర్చస్సును దెబ్బతీస్తాయి. వీటిని పోగొట్టుకునేందుకు రకరకాల క్రీములు వాడుతుంటారు. యువతులను ఎక్కువగా వేధించే సమస్య.. పిగ్మెంటేషన్. బుగ్గలు, నుదురుపై ఏర్పడే ఈ నల్లటి మచ్చలు.. అమ్మాయిల ముఖ వర్చస్సును దెబ్బతీస్తాయి. వీటిని పోగొట్టుకునేందుకు రకరకాల క్రీములు వాడుతుంటారు. అయితే, ఇంట్లో దొరికే పదార్థాలతోనే.. ఈ సమస్యకు చెక్ పెట్టొచ్చని సౌందర్య నిపుణులు చెబుతున్నారు.ఒక గిన్నెలో రెండు టేబుల్‌స్పూన్ల ఓట్‌మీల్, ఒక టేబుల్‌స్పూన్ పెరుగు, అర టేబుల్‌స్పూన్ టమాటా రసం వేసి.. బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని నల్లని మచ్చలపై రాసి.. 15-20 నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి. టమాటాలో ఉండే సహజసిద్ధమైన బ్లీచింగ్ గుణాలు.. చర్మాన్ని శుభ్రపరుస్తాయి. ఓట్‌మీల్.. ఎక్స్‌ఫోలియేటింగ్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. పిగ్మెంటేషన్‌ను తగ్గిస్తుంది. ఇక పెరుగు.. ముఖాన్ని మృదువుగా చేస్తుంది.కలబంద గుజ్జు, తేనె.. ఒక్కో టేబుల్‌స్పూన్ తీసుకోవాలి. ఇందులో రెండు టేబుల్‌స్పూన్ల పొప్పడి గుజ్జు వేసి.. ప్యాక్‌లాగా చేసుకోవాలి. దీన్ని పిగ్మెంటేషన్ ఉన్న చోట రాసి అరగంటపాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత కడిగేసుకోవాలి. కలబందలోని సుగుణాలు.. చర్మంలో కొలాజెన్ స్థాయిలను పెంచుతాయి. ముఖాన్ని మెరిపిస్తాయి. ఇక ముఖంపై మచ్చలను తొలగించడంలో తేనె సమర్థంగా పనిచేస్తుంది. పొప్పడిలో ఉండే పపైన్ అనే ఎంజైమ్.. చర్మంపైన నల్లని మచ్చలు, మొటిమలను తగ్గిస్తుంది.గుప్పెడు పుదీనా ఆకులను మెత్తటి పేస్ట్‌లా చేసుకోవాలి. దీన్ని పిగ్మెంటేషన్ ఉన్న ప్రాంతాల్లో అప్లయి చేసి.. 10-15 నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి. చర్మానికి రక్త ప్రసరణను మెరుగుపరచడంలో పుదీనా సాయపడుతుంది.సోయాపాలు, నిమ్మరసం, టమాటా గుజ్జు ఒక టేబుల్‌స్పూన్ చొప్పున తీసుకొని.. మెత్తటి పేస్ట్‌గా చేసుకోవాలి. నల్లని మచ్చలమీద ఈ మిశ్రమాన్ని అప్లయి చేసి.. పది నిమిషాలపాటు సున్నితంగా మసాజ్ చేసుకోవాలి. ఆ తర్వాత 10-15 నిమిషాలు బాగా ఆరనిచ్చి.. చల్లటి నీళ్లతో కడిగేసుకుంటే సరి. టమాటాలో ఉండే లైకోపీన్ వంటి యాంటి ఆక్సిడెంట్లు.. చర్మాన్ని యూవీ కిరణాల నుంచి రక్షిస్తాయి. చర్మఆరోగ్యానికి భరోసా ఇస్తాయి.ఆరెంజ్ తొక్కలను ఎండబెట్టి.. పొడిగా చేసుకోవాలి. అందులో కొద్దిగా పచ్చిపాలు కలిపి మెత్తని పేస్ట్‌గా తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని పిగ్మెంటేషన్ ఉన్నచోట అప్లయి చేసుకొని.. ఇరవై నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడిగేసుకోవాలి. ఆరెంజ్‌లో ఉండే విటమిన్ సి, యాంటి ఆక్సిడెంట్లు.. చర్మాన్ని కాంతిమంతంగా మారుస్తాయి.

# జుట్టుకు మునగాకు!



మునగ ఆకుల్లో పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. ఇవి అనేక శారీరక సమస్యలను దూరం చేస్తాయి. జుట్టు ఆరోగ్యాన్ని కాపాడటంలోనూ ముందుంటాయి. మునగాకులో ప్రొటీన్, ఫైబర్, విటమిన్ బి6, సి, ఐరన్, జింక్, క్యాల్షియం సమృద్ధిగా లభిస్తాయి. అవన్నీ జుట్టు సమస్యలకు చక్కటిపరిష్కారం చూపుతాయి. మునగ ఆకుల్లో పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. ఇవి అనేక శారీరక సమస్యలను దూరం చేస్తాయి. జుట్టు ఆరోగ్యాన్ని కాపాడటంలోనూ ముందుంటాయి. మునగాకులో ప్రొటీన్, ఫైబర్, విటమిన్ బి6, సి, ఐరన్, జింక్, క్యాల్షియం సమృద్ధిగా లభిస్తాయి. అవన్నీ జుట్టు సమస్యలకు చక్కటిపరిష్కారం చూపుతాయి. మునగాకుతో హెయిర్ ప్యాక్స్ తయారుచేసుకొని వాడితే.. అద్భుత ఫలితాలు కనిపిస్తాయి.

**తయారీ విధానం**


ఒక గిన్నెలో టేబుల్ స్పూన్ మునగాకు పొడి, టేబుల్ స్పూన్ ఉసిరి పొడిని తీసుకోవాలి. రెండిటినీ బాగా మిక్స్ చేసి.. కొద్దికొద్దిగా పెరుగు కలుపుతూ మెత్తని పేస్ట్ తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని కుదుళ్లకు పట్టేలా జుట్టుకు ప్యాక్ వేసుకోవాలి. అరగంట సేపు అలాగే ఉంచి.. గోరు వెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి.అనేక ప్రయోజనాలుమునగాకులో యాంటి బ్యాక్టీరియల్, యాంటి ఫంగల్ గుణాలు పుష్కలం. ఇవి జుట్టు కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. వెంట్రుకలు ఒత్తుగా పెరిగేందుకు సాయపడతాయి.ఇందులో ఉండే జింక్.. జుట్టు కుదుళ్లలోని సీబమ్‌ను క్రమబద్ధీకరిస్తుంది. దాంతో కుదుళ్లు తేమగా మారుతాయి. చుండ్రు, దురద వంటి సమస్యలను తరిమేస్తాయి.తెల్ల జుట్టు సమస్యకూ మునగాకు చక్కని పరిష్కారం. ఇందులో ఉండే యాంటి ఆక్సిడెంట్లు, విటమిన్ సి.. వెంట్రుకలు నెరవడానికి కారణమయ్యే ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి.మునగాకులో ఉండే బెహెనిక్, ఓలియిక్ ఆమ్లాలు.. జుట్టు ఆరోగ్యానికి భరోసా ఇస్తాయి. కుదుళ్లలో ఇన్‌ఫ్లమేషన్, ఇతర సమస్యల్ని తగ్గిస్తాయి.

# వెనిగర్‌ని వాడేద్దాం

మార్కెట్‌లో దొరికే కూరగాయలు, ఆకుకూరలపై క్రిమిసంహారక మందుల అవశేషాలు ఎక్కువగా ఉంటున్నాయి. ఎంత శుభ్రం చేసినా.. కొన్నిసార్లు అలాగే ఉండిపోతుంటాయి. మార్కెట్‌లో దొరికే కూరగాయలు, ఆకుకూరలపై క్రిమిసంహారక మందుల అవశేషాలు ఎక్కువగా ఉంటున్నాయి. ఎంత శుభ్రం చేసినా.. కొన్నిసార్లు అలాగే ఉండిపోతుంటాయి. అలాంటప్పుడు.. వెనిగర్ కలిపిన నీటితో కూరగాయలు, ఆకుకూరలను శుభ్రం చేస్తే మంచి ఫలితం ఉంటుంది.కొత్తిమీర, పుదీనాను వెనిగర్ కలిపిన నీటిలో నానబెడితే.. ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి.వంటలకు పులుపు కావాలంటే.. కొద్దిగా వెనిగర్‌ను వాడుకోవచ్చు. దీనివల్ల వంట రుచి తగ్గకుండా ఉంటుంది. ముఖ్యంగా సలాడ్లు, గ్రేవీ వంటకాల్లో వెనిగర్ బాగా ఉపయోగపడుతుంది.మాంసం మెత్తగా ఉడకాలంటే.. వెనిగర్‌ను వాడాల్సిందే. మాంసానికి కొద్దిగా వెనిగర్ రాయడం వల్ల ముక్కలు మెత్తబడుతాయి. త్వరగా ఉడుకుతాయి. అంతేకాదు.. మాంసంలో ఉండే హానికరమైన బ్యాక్టీరియా, కొవ్వును తొలగించడంలోనూ వెనిగర్ సాయపడుతుంది. వెనిగర్‌తో మాంసం రుచి కూడా పెరుగుతుంది.కేవలం వంటలకు మాత్రమే కాదు.. వంటింటిని శుభ్రం చేయడంలోనూ వెనిగర్ ముందుంటుంది. కూరగాయలు తరిగే బోర్డ్, స్టీల్ పాత్రలు, గాజు వస్తువుల మీది మరకలు, దుమ్ము, నూనె జిడ్డును తొలగించడంలో వెనిగర్ సమర్థంగా పనిచేస్తుంది. నీటిలో కొద్దిగా వెనిగర్ కలిపి.. ఆయా వస్తువులను తుడిస్తే తళతళా మెరిసిపోతాయి. వెనిగర్‌ను సరిగ్గా వాడితే.. వంట పనులు వేగంగా పూర్తవుతాయి



# కుండను శుభ్రం చేద్దామిలా..



ఒకప్పుడు మట్టికుండను సామాన్యుడి ఫ్రిజ్ అనేవాళ్లు! కానీ, ఇప్పుడు సామాన్యుడి కంటే సంపన్నులే మట్టి పాత్రల్ని ఎక్కువగా ఇష్టపడుతున్నారు. మట్టికుండకు మళ్లీ ఆదరణ పెరగడం బాగానే ఉంది. ఒకప్పుడు మట్టికుండను సామాన్యుడి ఫ్రిజ్ అనేవాళ్లు! కానీ, ఇప్పుడు సామాన్యుడి కంటే సంపన్నులే మట్టి పాత్రల్ని ఎక్కువగా ఇష్టపడుతున్నారు. మట్టికుండకు మళ్లీ ఆదరణ పెరగడం బాగానే ఉంది. కానీ, వాడే వాళ్లు ఆశించే ఆరోగ్య ప్రయోజనాలు పొందాలంటే కొన్ని జాగ్రత్తలు కూడా పాటించాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. మట్టికుండను కొన్న తర్వాత బాగా కడిగి, ఎండలో తడి ఆరిపోయేంత వరకు ఉంచాలని సూచిస్తున్నారు. కుండలో మంచినీళ్లు పోసిన తర్వాత ఇరవై నాలుగు గంటల్లోపు మాత్రమే వాటిని ఉపయోగించాలి. ఎందుకంటే, సాధారణ ఉష్ణోగ్రత వద్ద బ్యాక్టీరియా వేగంగా పెరుగుతుంది.కాబట్టి కుండలో పోసిన నీళ్లు 24 గంటల కంటే ఎక్కువగా నిల్వ ఉంటే తాగకూడదు. తప్పకుండా ఆ నీటిని పారబోసి కుండను శుభ్రంగా కడగాలి. నిల్వనీటిలో పెరిగే బ్యాక్టీరియా, ఆల్గే (నాచు వంటి సూక్ష్మజీవులు) కుండకు కూడా అంటుకుని ఉంటాయి. అవి పోయేందుకు గండ్ర ఉప్పుతో రుద్దాలి. కడిగేందుకు సాఫ్ట్‌గా ఉండే పీచు, గోరువెచ్చని నీటిని వాడాలి. ఇలా చేయడం వల్ల నీటిలో ఉండే రసాయనాలను మట్టికుండ గ్రహిస్తుంది. నీళ్లు స్వచ్ఛంగా ఉంటాయి. అలాగే వారానికి ఒకసారి నిమ్మరసంతో ఉప్పు లేదా బేకింగ్ సోడా కలిపి కడిగితే కుండలో ఉండే బ్యాక్టీరియా, ఆల్గేని పూర్తిగా తొలగించవచ్చు.

# చేతుల పరిశుభ్రత గురించి అపోహలు ఎన్నో..



వాటిని నివృత్తి చేసుకుందామిలా! చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఎన్నో ఇన్ఫెక్షన్లు, రోగాలు వ్యాప్తి చెందకుండా నివారించవచ్చు. అయితే, దీని ప్రయోజనం అలా ఉంచితే చేతుల పరిశుభ్రత గురించి ఎన్నో అపోహలు ఉంటాయి. వాటిని నివృత్తి చేసుకుందాం. చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఎన్నో ఇన్ఫెక్షన్లు, రోగాలు వ్యాప్తి చెందకుండా నివారించవచ్చు. అయితే, దీని ప్రయోజనం అలా ఉంచితే చేతుల పరిశుభ్రత గురించి ఎన్నో అపోహలు ఉంటాయి. వాటిని నివృత్తి చేసుకుందాంఎక్కువసేపు గ్లవ్స్ తొడుక్కోవడం వల్ల సురక్షితంగా ఉంటామని చాలామంది భ్రమలో ఉంటారు. నిజానికి గ్లవ్స్ తొడుక్కొని వస్తువులు ఇతరులకు ఇవ్వడం వల్ల ఒకరి నుంచి మరొకరికి ఇన్ఫెక్షన్ల ముప్పు ఎక్కువ. వండుతున్నప్పుడు, ఏవైనా వస్తువులు పట్టుకొన్నప్పుడు గ్లవ్స్ వాడుతుంటారు. అయితే, గ్లవ్స్ విడిచిపెట్టిన తర్వాత కూడా చేతులు శుభ్రం చేసుకోవాల్సిందే. అంతేకాదు గ్లవ్స్‌లో కూడా దుమ్ము, బ్యాక్టీరియా ఉండే అవకాశం ఉంది. ఇవి ఇతరులకు వ్యాపించవచ్చు. కాబట్టి, గ్లవ్స్ ధరించడం కంటే సబ్బుతో చేతులు కడుక్కోవడం మంచిది.హ్యాండ్ వాష్ పనితీరును నీటి ఉష్ణోగ్రత ఏమాత్రం మార్చదు. సూక్ష్మక్రిములు సబ్బు ప్రభావంతో చనిపోతాయి. నీళు అవి వేడివైనా, చల్లటివైనా సబ్బు వదిలిపోవడానికే అని గుర్తుంచుకోవాలి. చేతులు కడుక్కునే విషయంలో చల్లటి నీళ్ల కంటే వేడి నీళ్లు ప్రయోజనకరమని శాస్త్రీయమైన ఆధారాలైతే లేవు.హ్యాండ్ వాష్ (సబ్బు) స్థానాన్ని శానిటైజర్ భర్తీ చేయదు. సబ్బుతో చేతులు కడుక్కోవడంతో వచ్చే ఫలితం శానిటైజర్ ద్వారా ఒనగూరదు. అన్ని సూక్ష్మక్రిములతో పోరాటానికి సబ్బుతో చేతులు కడుక్కోవడం సమర్థంగా పనిచేస్తుంది. శానిటైజ్ చేసుకోవడం దీనికి ప్రత్యామ్నాయం కాదు. కాబట్టి, చేతులను సబ్బుతో కనీసం 20 సెకండ్లు కడుక్కోవాలి. ఇలా చేస్తే బ్యాక్టీరియా, ఇతర సూక్ష్మక్రిముల నుంచి తగిన రక్షణ లభిస్తుంది.చేతులను సరైన పద్ధతిలోనే కడుక్కోవాలి. అరచేతులు, వెనకభాగం, వేళ్ల మధ్య, బొటనవేలు, గోళ్ల భాగం, మణికట్టు ఇలా అన్ని భాగాలను సబ్బుతో కనీసం 20 సెకండ్లు కడుక్కోవాలి. ఆ తర్వాత శుభ్రమైన తువాలుతో తుడుచుకోవాలి. సరైన విధానం వైద్యుడి ద్వారా తెలుసుకొని ఆచరించడం మేలు.వాష్‌రూం తర్వాత వంటకుముందువాష్‌రూంకు వెళ్లివచ్చిన తర్వాత, వంటకు ముందు చేతులు కడుక్కోవాలని సాధారణంగా అనుకుంటారు. అయితే ఇది పరిసరాల్లో మనం ముట్టుకునే వస్తువులను బట్టి ఆధారపడి ఉంటుంది. రైళ్లు, బస్సులు, బాగా జనం ఉన్న ప్రదేశాలు, పెంపుడు జంతువులను తాకినప్పుడు, తలుపు హ్యాండిల్స్, ఫర్నిచర్, స్విచ్చులు, లిఫ్ట్ బటన్లు ఇలా ఎక్కువమంది వాడే వస్తువులను పట్టుకొన్నప్పుడు, మీ ముఖం, కండ్లు, ముక్కు తాకిన సందర్భాల్లో, గ్లవ్స్ ధరించడానికి ముందు ఆ తర్వాత కూడా చేతులు శుభ్రంగా కడుక్కోవాల్సిందే.

## జీసీసీల అడ్డాగా హైదరాబాద్.. బెంగళూరును అధిగమించిన భాగ్యనగరం



గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ల అడ్డాగా హైదరాబాద్ మారిపోయింది. దేశీయ, అంతర్జాతీయ టెక్నాలజీ దిగ్గజాలు తమ వ్యాపారాన్ని విస్తరించేక్రమంలో తమ జీసీసీ సెంటర్లను ఆకర్శించడంలో భాగ్యనగరం ముందువరుసలో నిలిచింది. ప్ర గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ల అడ్డాగా హైదరాబాద మారిపోయింది. దేశీయ, అంతర్జాతీయ టెక్నాలజీ దిగ్గజాలు తమ వ్యాపారాన్ని విస్తరించేక్రమంలో తమ జీసీసీ సెంటర్లను ఆకర్శించడంలో భాగ్యనగరం ముందువరుసలో నిలిచింది. ప్రస్తుతేడాది జనవరి నుంచి నవంబర్ వరకు దేశవ్యాప్తంగా ఏర్పాటైన మొత్తం జీసీసీల్లో అత్యధికంగా హైదరాబాద్‌లో ప్రారంభించబడ్డాయి.గడిచిన కొన్నేండ్లుగా జీసీసీలను అత్యధికంగా ఆకర్షిస్తున్న బెంగళూరును ఈసారికి రెండోస్థానానికి వెనక్కినెట్టి తొలిస్థానాన్ని కైవసం చేసుకున్నట్టు యూనర్‌ఐక్యూ విడుదల చేసిన సర్వేలో వెల్లడించింది. జనవరి నుంచి నవంబర్ వరకు దేశవ్యాప్తంగా 85 నుంచి 95 జీసీసీలు ఏర్పాటు కాగా, వీటిలో 46 శాతం జీసీసీలు హైదరాబాద్‌లో ప్రారంభం కావడం విశేషం. అలాగే బెంగళూరు 33 శాతం వాటాతో రెండో స్థానాన్ని సరిపెట్టుకున్నది. వీటిలో కొత్తగా ఏర్పాటవుతున్నవి 60 కాగా, మిగతావి సంస్థలు తమ వ్యాపార విస్తరణలో భాగంగా జీసీసీలను నెలకొల్పుతున్నాయి.

## మళ్లీ పసిడి పరుగు గత కొన్ని రోజులుగా తగ్గుతూ వచ్చిన పుత్తడి మళ్లీ ప్రియమైంది.



అంతర్జాతీయ మార్కెట్లో గోల్డ్ ధరలు భారీగా పుంజుకోవడం వల్లనే దేశీయంగా అధికమయ్యాయి. గత కొన్ని రోజులుగా తగ్గుతూ వచ్చిన పుత్తడి మళ్లీ ప్రియమైంది. అంతర్జాతీయ మార్కెట్లో గోల్డ్ ధరలు భారీగా పుంజుకోవడం వల్లనే దేశీయంగా అధికమయ్యాయి. న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో పదిగ్రాముల బంగారం ధర రూ.1,500 ఎగబాకి రూ.1,27,300 పలికింది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన గోల్డ్ ధర కూడా అంతే స్థాయిలో ఎగబాకి రూ.1,26,700కి చేరుకున్నది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 46.42 డాలర్లు పెరిగి 4,114 డాలర్లకు చేరుకోగా, వెండి 52.29 డాలర్లకు చేరుకున్నది.ఇంకా చదవల్సిన వార్తలుహైదరాబాద్‌లో కాగ్ 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్)..హైదరాబాద్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను నెలకొల్పడానికి సిద్ధమైంది. విభాగాల్లో అధునాతన నైపుణ్యాలు, ప్రామాణికమైన అధిక-నాణ్యత ఆర్థిక ఆడిట్ పద్ధతులను పెంపొందించడానికి ఈ సెంటర్‌ను నెలకొల్పబోతున్నట్టు కాగ్ డిప్యూటీ ఏఎం బజాజ్ తెలిపారు. ఆర్థిక ఆడిటింగ్‌లో నూతన ఆవిష్కరణలు, పరిశోధన, వృత్తిపరమైన వృద్ధిలో ఈ జాతీయ కేంద్రం ముందంజలో ఉండాలని యోచిస్తున్నట్టు చెప్పారు.

## కొనుగోళ్ల జోష్.. 85వేల ఎగువన ముగిసిన సెన్సెక్స్..!



దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల నుంచి గట్టెక్కాయి. ఐటీ, ఫైనాన్షియల్ షేర్లు రాణించడంతో మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 84,643.78 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో మొదలైంది. ఆ తర్వాత మార్కెట్లు కోలుకున్నాయి. ముడి చమురు ధరలు తగ్గడంతో పాటు బలమైన కొనుగోళ్లతో మార్కెట్లు లాభపడ్డాయి. దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల నుంచి గట్టెక్కాయి. ఐటీ, ఫైనాన్షియల్ షేర్లు రాణించడంతో మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 84,643.78 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో మొదలైంది. ఆ తర్వాత మార్కెట్లు కోలుకున్నాయి. ముడి చమురు ధరలు తగ్గడంతో పాటు బలమైన కొనుగోళ్లతో మార్కెట్లు లాభపడ్డాయి. ఇంట్రాడేలో 84,525.98 కనిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. గరిష్టంగా 85,236.77 పాయింట్ల వరకు పెరిగింది. చివరకు 513.45 పాయింట్ల లాభంతో 85,186.47 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ 142.60 పాయింట్లు పెరిగి 26,052.65 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ 0.3శాతం పెరగ్గా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.4శాతం పడిపోయింది. నిఫ్టీ బ్యాంక్ వరుసగా మూడవ సెషన్‌లో కొత్తగా 59,264.25 పాయింట్ల వద్ద రికార్డు స్థాయికి చేరుకుంది. 0.54శాతం లాభాలతో 59,216.05 వద్ద ముగిసింది. ఐటీ ఇండెక్స్ 3శాతం, పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 1.2శాతం పెరిగింది. మీడియా ఇండెక్స్ 0.3శాతం, రియాలిటీ ఇండెక్స్ 0.4శాతం తగ్గాయి.నిఫ్టీలో అత్యధికంగా లాభపడిన వాటిలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, మాక్స్ హెల్త్‌కేర్, ఇన్ఫోసిస్, విప్రో, టీసీఎస్ ఉండగా.. టీఎంపీవీ, కోల్ ఇండియా, మారుతి సుజుకి, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్ నష్టపోయాయి. వెస్టన్ రైల్వేస్ నుంచి ఆర్డర్ సాధించినా జీఆర్ ఇన్ఫ్రాప్రాజెక్ట్స్ షేర్లు 2శాతం పడిపోయాయి. ఇన్ఫోసిస్ షేర్లు బైబ్యాక్ ఆఫర్ కంటే ముందు 4శాతం పెరగ్గా.. హిందూస్తాన్ యూనిలీవర్ షేర్లు దాదాపు 2శాతం వృద్ధిని నమోదు చేశాయి. బయోకాన్ షేర్ ధర 3శాతం తగ్గగా.. సెబీ హెచ్చరిక లేఖతో నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ షేర్ ధర 1.2శాతం పడిపోగా.. కెనడా విస్తరణ నేపథ్యంలో హెచ్‌సీఎల్ టెక్నాలజీ షేర్లు 4శాతం పెరిగాయి. భారత్ ఫోర్జ్, ఎం అండ్ ఎం ఫైనాన్షియల్, ఎంసిఎక్స్ ఇండియా, హీరో మోటోకార్ప్, ఫెడరల్ బ్యాంక్, టైటాన్ కంపెనీ, ఎస్‌బీఐ, బీహెచ్‌ఈఎల్ వంటి 120కి పైగా స్టాక్‌లు బీఎస్ఇలో 52 వారాల గరిష్టాన్ని తాకాయి.

## జీఆర్‌టీ జ్యువెలర్స్‌లో గోల్డ్ ఎక్సేంజ్ మేళా

ఇప్పుడే పాత బంగారాన్ని మార్పిడిచేసుకోవడానికి అత్యుత్తమసమయమని,జీఆర్‌టీ జ్యువెలర్స్'గోల్డ్‌ఎక్సేంజ్ ' మేళాను ప్రకటించిందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగంచేసుకోవాలని సంస్థమేనేజింగ్‌డైరెక్టర్ జీఆర్ ఆనంద్ అనంత పద్మనాభన్ అన్నారు. సిటీబ్యూరో,నవంబర్ 18 ఇప్పుడే పాత బంగారాన్ని మార్పిడి చేసుకోవడానికి అత్యుత్తమ సమయ మని, జీఆర్‌టీ జ్యువెలర్స్ 'గోల్డ్ ఎక్సేంజ్ ' మేళాను ప్రకటించిందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జీఆర్ ఆనంద్ అనంత పద్మనాభన్ అన్నారు. ఈ ప్రత్యేక అవకాశంలో కస్టమర్లకు తమ పాత బంగారాన్ని మార్పిడి చేసుకునే విలువతోపాటు గ్రాముకు రూ. 150 అదనంగా పొందవచ్చని మేళా ప్రారంభోత్సవం సందర్భంగా ఎండీ తెలిపారు.

# మెరిసిన ఐటీ, బ్యాంకింగ్ షేర్లు దేశీయ స్టాక్ మార్కెట్లు

**ఆల్‌టైమ్ హైకి చేరువలో సూచీలు**


**513 పాయింట్లు ఎగిసిన సెన్సెక్స్**

**143 పాయింట్లు పుంజుకున్న నిఫ్టీ**

మరోమారు ఆల్‌టైమ్ హై రికార్డు స్థాయిలకు చేరువయ్యాయి. బుధవారం బాంబే స్టాక్ ఎక్సేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ మళ్లీ 85వేల మార్కును దాటింది. దేశీయ స్టాక్ మార్కెట్లు మరోమారు ఆల్‌టైమ్ హై రికార్డు స్థాయిలకు చేరువయ్యాయి. బుధవారం బాంబే స్టాక్ ఎక్సేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ మళ్లీ 85వేల మార్కును దాటింది. నేషనల్ స్టాక్ ఎక్సేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా 26వేల మార్కును అధిగమించింది. ఐటీ, బ్యాంకింగ్ షేర్లు మదుపరులను ఆకట్టుకోవడంతో సెన్సెక్స్ 513.45 పాయింట్లు లేదా 0.61 శాతం పుంజుకొని 85,186.47 వద్ద నిలిచింది. ఒకానొక దశలో 85,236.77 పాయింట్లదాకా వెళ్లింది. ఇక నిఫ్టీ 142.60 పాయింట్లు లేదా 0.55 శాతం పెరిగి 26,052.65 దగ్గర ముగిసింది. ఇంట్రా-డేలో 26,074.65ను తాకింది. భారత్-అమెరికా ట్రేడ్ డీల్ కుదురుతుందన్న అంచనాల మధ్య దేశీయ సంస్థాగత మదుపరులు కొనుగోళ్లకు పెద్దపీట వేశారు. గత ఏడాది సెప్టెంబర్ 26న సెన్సెక్స్ తొలిసారి 85,836.12 పాయింట్ల వద్ద ముగిసింది. అలాగే నిఫ్టీ 26,216.05 పాయింట్ల దగ్గర నిలిచింది. ఇప్పటిదాకా ఇవే సూచీలు ఆల్‌టైమ్ హై రికార్డులు. ఇప్పుడు ఈ స్థాయిలకు అటు సెన్సెక్స్, ఇటు నిఫ్టీలు దగ్గరగా వచ్చాయి. ఈ ఉత్సాహం ఇలాగే కొనసాగితే ఈ వారం సరికొత్త ఆల్‌టైమ్ హై రికార్డులు నమోదు కావడం ఖాయమేనంటున్నారంతా. సెన్సెక్స్ షేర్లలో.. హెచ్‌సీఎల్ టెక్, ఇన్ఫోసిస్, టీసీఎస్, హిందుస్థాన్ యునీలివర్, సన్ ఫార్మా, టైటాన్ షేర్లు పెద్ద ఎత్తున లాభాలను అందుకున్నాయి. అయితే టాటా మోటర్స్ ప్యాసింజర్ వెహికిల్స్, మారుతీ, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు నష్టాలకే పరిమితమయ్యాయి.కాగా, గురువారం నుంచి ఇన్ఫోసిస్ రూ.18,000 కోట్లషేర్‌బైబ్యాక్‌మొదలవు తుండటంతో మార్కెట్ సెంటిమెంట్ బలపడిందన్న అభిప్రాయాన్ని లెమన్ మార్కెట్స్ డెస్క్ రిసెర్చ్ అనలిస్ట్ గౌరవ్ గార్గ్ వ్యక్తం చేశారు. భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరే వీలుందన్న అంచనాలూ దీనికి తోడయ్యాయని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల విలీనాల వార్తలు ఆయా షేర్లను ఆకర్షణీయంగా మార్చాయన్న విశ్లేషణలూ ట్రేడింగ్ వర్గాల నుంచి ఉన్నాయి.అంతర్జాతీయ మార్కెట్లలో..గ్లోబల్ మార్కెట్లలో దక్షిణ కొరియా, జపాన్, హాంకాంగ్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. చైనా మాత్రం లాభపడింది. అయితే అంతర్జాతీయ మార్కెట్ల కదలికల ప్రభావం భారతీయ మార్కెట్లపై ఎక్కువగా లేదని మార్కెట్ ఎక్స్‌పర్ట్స్ చెప్తున్నారు. అందుకు తాజా లాభాలే నిదర్శనమని చెప్తున్నారు. నిజానికి గత 6 రోజులుగా సూచీలు లాభాల్లోనే పరుగులు పెట్టాయి. అయితే మంగళవారం ఈ ర్యాలీకి బ్రేకులుపడ్డాయి. విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐలు) రూ.728.82 కోట్ల పెట్టుబడుల్ని వెనక్కి తీసుకున్నారు. అయితే దేశీయ సంస్థాగత మదుపరులు (డీఐఐలు) రూ.6,156.83 కోట్ల పెట్టుబడులు పెట్టారని స్టాక్ ఎక్సేంజ్‌ల గణాంకాలు తేటతెల్లం చేస్తున్నాయి.



# గగన్‌యాత్రలో మరో ముందడుగు..! సీఈ20 క్రయోజనిక్ ఇంజిన్ కొత్త స్టార్ట్-అప్ టెస్ట్ విజయవంతం..!



భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో మరో మైలురాయిని చేరుకుంది. గగన్‌యాన్ యాత్రలో మరో ముందడుగు వేసింది. నవంబర్ 7న మహేంద్రగిరిలోని ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన పరీక్షల్లో ఎల్‌వీఎం3 రాకెట్‌ను నడిపించే సీఈ20 క్రయోజెనిక్‌ఇంజిన్‌నుకొత్త 'బూట్‌స్ట్రాప్ మోడ్'లో విజయవంతంగా స్టార్ట్ చేసింది. భారతీయఅంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో మరో మైలురాయిని చేరుకుంది. గగన్‌యాన్ యాత్రలో మరోముందడుగువేసింది .నవంబ ర్7న మహేంద్రగి రిలోని ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన పరీక్షల్లో ఎల్‌వీఎం3రాకెట్‌నునడిపించే సీఈ20 క్రయోజెనిక్‌ఇంజిన్‌నుకొత్త 'బూట్‌స్ట్రాప్‌మోడ్'లో విజయవంతంగా స్టార్ట్ చేసింది. దాదాపు పది సెకన్ల పాటు ఈ పరీక్ష నిర్వహించినట్లు ఇస్రో తెలిపింది. ఈ ఇంజిన్ ఇప్పటికే 19 నుంచి 22 టన్నుల వరకూ థ్రస్ట్ స్థాయిలో ప్రయోగాల్లో పని చేసింది. తాజాగా బూట్‌స్ట్రాప్ స్టార్ట్ సాధించడం విశేషం.అదనంగా ఉండే స్టోర్డ్ గ్యాస్ సిస్టమ్ అవసరం లేకుండానే థ్రస్ట్ చాంబర్, గ్యాస్ జెనరేట్‌లో మల్టీ ఎలిమెంట్ ఇగ్నిటర్ ఉపయోగించి ఈ విధానం సాధించినట్లు చెప్పింది. ఈ కొత్త స్టార్ట్ అప్ టెక్నిక్ సహాయంతో ఇంజిన్‌లోని టర్బోపంపులు తానే వేగంగా పెంచుకుంటూ స్థిరస్థితికి చేరుతాయని.. దాంతో రాకెట్ బరువు తగ్గి, సామర్థ్యం పెరుగుతుందని తెలిపింది. ప్రయాణంలో ఇంజిన్‌ను మళ్లీ మళ్లీ ఆన్-ఆఫ్ చేసే సామర్థ్యం సైతం పెరుగుతుంది. బహుళ కక్ష్య ప్రయోగాలు, కాంప్లెక్స్ మిషన్ ప్రొఫైల్స్, ముఖ్యంగా మనుషుల్ని అంతరిక్షంలోకి పంపే ప్రయోగాలకు ఇది ఎంతో కీలకం. గగన్‌యాన్ మిషన్‌కు ఈ టెక్నాలజీ మరింత వేగాన్ని ఇచ్చినట్లయ్యింది.ఈ ప్రయోగంతో భారతీయ వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపడానికి చేస్తున్న ప్రయోగాలు మరింత విజయవంతమయ్యాయి. ఈ పరీక్షలో థ్రస్ట్ చాంబర్‌ను ఇగ్నిషన్ చేసిన తర్వాత, ట్యాంక్ హెడ్ కండిషన్స్‌లో గ్యాస్ జనరేటర్‌ను మండించి, స్టార్ట్-అప్ సిస్టమ్‌ను ఉపయోగించకుండా టర్బోపంప్‌ను ప్రారంభించారు. ఆ తర్వాత, ఇంజిన్ బూట్-స్ట్రాప్ మోడ్ బిల్డ్-అప్, స్టెడి-స్టేట్ ఆపరేషన్ విజయవంతమయ్యాయి. ఈ విజయంతో ఇస్రో ఎలాంటి సహాయక స్టార్ట్-అప్ సిస్టమ్ లేకుండా గ్యాస్-జనరేటర్ సైకిల్ క్రయోజెనిక్ ఇంజిన్ బూట్-స్ట్రాప్ మోడ్ స్టార్టింగ్‌ను విజయవంతంగా ప్రదర్శించింది. బహుశా ప్రపంచంలోనే తొలిసారి కావొచ్చు. భవిష్యత్‌లో ఎల్‌వీఎం 3 ఫ్లయిట్ రీస్టార్ట్ సామర్థ్యం, మిషన్ ఫ్లెక్సిబిలిటీని పెంచే దిశగా ఇది మైలురాయని ఇస్రో పేర్కొంది.

# గూగుల్ యూజర్లకు గుడ్‌న్యూస్.. జెమినీ 3 మోడల్‌ను లాంచ్ చేసిన కంపెనీ..!

ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కొత్త పుంతలు తొక్కుతున్నది. టెక్ దిగ్గజాలు పోటీపడి కొత్త టూల్స్‌ని పరిచయం చేస్తున్నాయి. యూజర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. తాజాగా గూగుల్ జనరేటివ్ ఏఐ మోడల్, జెమిని-3ని మోడల్‌ని లాంచ్ చేసింది. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కొత్త పుంతలు తొక్కుతున్నది. టెక్ దిగ్గజాలు పోటీపడి కొత్త టూల్స్‌ని పరిచయం చేస్తున్నాయి. యూజర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. తాజాగా గూగుల్ జనరేటివ్ ఏఐ మోడల్, జెమిని-3ని మోడల్‌ని లాంచ్ చేసింది. జెమిని 2.5 స్థానంలో భర్తీ చేయనున్నది. ఇదే ఇప్పటి వరకు తమ మోస్ట్ ఇంటలిజెంట్ మోడల్ అని కంపెనీ చెబుతోంది. ప్రెస్ బ్రీఫింగ్‌లో కంపెనీ ప్రతినిధులు జెమిని 3 అనేక కీలక పరిశ్రమ బెంచ్‌మార్క్‌లను అగ్రస్థానంలో నిలిపిందని, దాని సామర్థ్యాలను నిరూపించాయని చెప్పారు. గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ కంపెనీ మోస్ట్ టాలెంట్ మోడల్‌గా అభివర్ణించారు.కొత్త ఏఐ మోడల్‌ను సైబర్ దాడుల నుంచి కాపాడేలా రూపొందించినట్లు చెప్పింది. గూగుల్ సెర్చ్ ఇంజిన్‌లో వస్తున్న ఏఐ మోడ్‌తో కొత్త ఏఐ మోడల్‌ను ఇంటిగ్రేట్ చేసినట్లు చెప్పింది. గూగుల్ చీఫ్ ఏఐ ఆర్కిటెక్ట్ వ్లోగ్ మాట్లాడుతూ కంపెనీ ఇప్పుడు గతంలో కంటే వేగంగా మోడల్స్‌ను విడుదల చేస్తుందన్నారు. ఈ సారి గూగుల్ జెమిని-3ని తనసెర్చ్‌ఇంజిన్‌లోతొలిసారిగా విడుదలతోపాటుఏకకాలంలో అనుసంధానించినట్లుగా పేర్కొంది. గతంలో అప్‌డేట్ చేసేందుకు వారాలు, నెలలు పట్టేది.ఏఐమోడ్‌నిఉపయోగించి గూగుల్‌ప్రీమియంసబ్‌స్క్రిప్షన్ వినియోగదారులుజెమిని3ని వినియోగించుకోవచ్చు.ఈ మోడల్ సంప్రదాయ వెబ్ లింక్స్‌కు బదులుగా సంక్లిష్టమైన ప్రశ్నలకుఏఐ జెనరేటెడ్ సమాధానాలు ఇస్తుంది. ఇక గూగుల్ కొత్త ఫీచర్స్‌ను తీసుకువచ్చింది. గూగుల్ జెమిని ఏజెంట్‌అనేకొత్తఫీచర్‌ను ప్రవేశపెట్టింది. ఇది ఈ-మెల్ ఇన్‌బాక్స్ నుంచి టూర్ ప్లాన్ వరకు మల్టిపుల్ టాస్క్‌ల వరకు ఆటోమేటిక్‌గా పనులు పూర్తి చేస్తుంది. అలాగే, గూగుల్ కొత్తగా జెమిని యాప్‌ను పునరుద్ధరించింది. ఇందులో ఏఐ ఇప్పుడు టెక్ట్స్ సమాధానాలు ఇవ్వడంతో పాటు వెబ్‌సైట్‌లాంటి ఇంటర్‌ఫేస్‌లో డిస్‌ప్లే విజువల్, ఇంటరాక్టివ్ ఎలిమింట్స్‌ను ప్రదర్శిస్తుంది. బిజినెస్ యూజర్ల కోసం 'యాంటీగ్రావిటీ' ప్లాట్‌ఫామ్ ని అభివృద్ధి చేసింది. ఈ ప్లాట్‌ఫామ్ ఏఐ ఏజెంట్లకు వారి సొంత కోడ్‌ను ప్లాన్ చేసుకునే, రాసి ఇచ్చేసామర్థ్యాన్ని ఇస్తుంది. జెమిని 3 డెవలపర్‌ల కోసం అనేక కొత్త కోడింగ్ ఫీచర్స్‌ను సైతం జోడిస్తుంది.




# రిస్క్? లేకుండా మంచి రాబడి కావాలా? డెట్ ఫండ్స్ బెస్ట్ ఆప్షన్- కానీ ఈ విషయాలు తెలుసుకోవాల్సిందే!




స్టాక్ మార్కెట్‌లో ఒడుదొడుకులు సహజం. అందవల్ల స్వల్పకాలంలో నష్టభయం ఎక్కువగా ఉంటుంది. అందుకే చాలా మంది డెట్ పథకాలవైపు మొగ్గు చూపుతారు. అయితే డెట్ ఫండ్స్?లో కూడా రిస్క్ ఉంటుంది. కనుక డెట్ పథకాలు పూర్తిగా సురక్షితం అనే అపోహలు వీడడం మంచిది. అందుకే డెట్ ఫండ్లలో ఇన్వెస్ట్ చేసే ముందు కొన్ని కీలక విషయాలు కచ్చితంగా తెలుసుకోవాలి. అవేంటో ఇప్పుడు చూద్దాం.1. మీ లక్ష్యం ఏమిటి డెట్ ఫండ్స్ ప్రధానంగా గవర్నమెంట్ బాండ్లు, ట్రెజరీ బిల్లులు, కార్పొరేట్ బాండ్లు మొదలైన పథకాల్లో మదుపు చేస్తాయి. సాధారణ ఈక్విటీ పథకాలతో పోలిస్తే, వీటి పెట్టుబడి వ్యూహం కాస్త భిన్నంగా ఉంటుంది. కొన్ని ఫండ్లు మూడేళ్ల పరిమితి ఉన్న బాండ్లలో ఇన్వెస్ట్? చేస్తాయి. మరికొన్ని స్వల్పకాలిక పథకాల్లో మదుపు చేస్తాయి. కనుక డెట్ ఫండ్లలో మదుపు చేసే ముందు మీ ఆర్థిక లక్ష్యం, వ్యూహం గురించి కచ్చితంగా ఆలోచించుకోవాలి.2. వ్యవధి?డెట్ ఫండ్లు ప్రధానంగా వివిధ వ్యవధులు కలిగిన బాండ్లు, సెక్యూరిటీల్లో మదుపు చేస్తాయి. కొన్ని డెట ఫండ్స్? వారం వ్యవధి ఉన్న బాండ్లలోనూ పెట్టుబడులు పెడతాయి. మరికొన్ని మూడేళ్ల వ్యవధి ఉన్న బాండ్లలో ఇన్వెస్ట్ చేస్తాయి. కనుక, మీరు ఎంత కాలం పెట్టుబడిని కొనసా గించాలని అనుకుంటున్నారో ముందుగానే నిర్ణయించుకోవాలి. మీరు మదుపు చేయాల నుకుంటున్న డెట్ ఫండ్ వివిధ పథకాల్లో ఎంత వ్యవధి పాటు ఇన్వెస్ట్?మెంట కొనసాగిస్తుందన్న విషయాన్ని తెలుసుకోవాలి. దీనివల్ల ఏ స్థాయిలో మీకు రాబడి వస్తుందో ముందుగానే ఒక అంచనాకు రావచ్చు. ఉదాహరణకు ఒక ఫండ్ సగటున మూడేళ్ల వ్యవధి ఉన్న పథకాల్లో మదుపు చేస్తుందని అనుకుందాం. అప్పుడు 2 నుంచి 3 ఏళ్ల వరకు పెట్టుబడిని కొనసాగించాలనుకున్నవారే ఆ డెట్ ఫండ్‌ను ఎంచుకోవాలి.3. రాబడి మాటేమిటి?ఇన్వెస్టర్లు గుర్తించుకోవాల్సిన అంశం ఏమిటంటే, వడ్డీ రేట్లు పెరిగినప్పుడు, డెట్ ఫండ్ల రాబడి తగ్గుతుంది. వడ్డీ రేట్లు తగ్గితే, డెట ఫండ్ల నుంచి కాస్త అధిక రాబడి వస్తుంది. అందుకే వివిధ సందర్భాల్లో డెట ఫండ్స్? అందించిన ప్రతిఫలాన్ని బేరీజు వేసుకోవాలి. నిపుణుల ప్రకారం, డెట్ ఫండ్ల నుంచి సగటున 7-9 శాతం వరకు రాబడిని ఆశించవచ్చు.4. గతం గతఃగత రాబడులు, భవిష్యత్ రాబడికి హామీ ఇవ్వవని మదుపరులు గుర్తుంచుకోవాలి. చరిత్ర అనేది కేవలం ఒక అంచనాకు రావడానికి మాత్రమే ఉపయోగపడుతుంది. కనుక వివిధ మార్కెట్ పరిస్థితుల్లో డెట ఫండ్స్? పనితీరు ఎలా ఉందనేది బేరీజు వేసుకొని, ఒక సరైన నిర్ణయానికి రావాలి. ఏడాది, మూడు, ఐదేళ్ల కాల వ్యవధుల్లో సదరు ఫండ్ ఎలా పనిచేసింది? ఎంత రాబడి ఇచ్చింది? అనేది చూడాలి. డెట ఫండ్స్ రాబడి ప్రామాణిక సూచీలను అధిగమించిందా? లేదా ఆయా విభాగాల్లోని ఇతర ఫండ్లతో పోల్చి చూసినప్పుడు, మెరుగైన రాబడులను ఇచ్చిందా? అనేది చూసుకోవాలి. పెట్టుబడులు పెట్టేటప్పుడు కచ్చితంగా పరిశోధన చేయాల్సి ఉంటుందని మరిపోకూడదు.5. రేటింగ్స్ చూడాలి!డెట్ ఫండ్లపై వచ్చే రాబడి క్రెడిట్ రేటింగ్ అధికంగా ఉంటుంది.రేటింగ్ ఉన్న బాండ్లలో మదుపు చేసినప్పుడు, ఆ డెట్ ఫండ్స్‌లో నష్టభయం కాస్త తక్కువగా ఉంటుంది. అయితే చాలా మంది ఎక్కువ వడ్డీ రేటుకు ఆశపడి, తక్కువ రేటింగ్ ఉన్న డెట ఫండ్లలో మదుపు చేస్తుంటారు. కానీ ఇలా చేయడం ఏ మాత్రం శ్రేయస్కరం కాదు.6. పెద్ద ఫండ్లలోనే!డెట్ ఫండ్లను ఎంచుకునేటప్పుడు, ఆయా ఫండ్ల కింద, నిర్వహణలో ఉన్న ఆస్తుల విలువను (ఏయూఎం) కూడా పరిశీలించాలి. అధిక ఏయూఎం ఉన్న డెట ఫండ్‌లలో నష్టభయం కాస్త తక్కువగా ఉంటుంది. పెట్టుబడి సులభంగా వెనక్కి తీసుకునేందుకూ వీలుంటుంది.నోట : ఈ ఆర్టికలలో చెప్పిన అంశాలు కేవలం మీ అవగాహన కోసం మాత్రమే. కీలక ఆర్థిక నిర్ణయాలు తీసుకునే ముందు మీ వ్యక్తిగత ఆర్థిక నిపుణుల సలహాలు తీసుకోవడం మంచిది.



# మరో మోసం.. మొన్న అదితీ ఇప్పుడు శ్రియ

టెక్నాలజీ పెరిగిపోయిన తర్వాత ఏది నిజమో ఏది అబద్ధమో అర్థం కావట్లేదు. ఎందుకంటే మన పేరుని, ఫోన్ నంబర్లని ఎంతలా మోసాలకు ఉపయోగిస్తున్నారో చూస్తూనే ఉన్నాం. ఇప్పుడు టాలీవుడ్ హీరోయిన్లు కూడా ఇలాంటి ఓ స్కామ్ బారిన పడుతున్నారు. రెండు రోజుల క్రితమే హీరోయిన్ అదితీ రావు హైదరీ తన పేరుతో వాట్సాప్‌లో మోసం జరుగుతుందని బయటపెట్టగా.. ఇప్పుడు ఇదే తరహాలో తన పేరుతోనూ జరుగుతోందని శ్రియ పోస్ట్ పెట్టింది. ఇప్పుడు ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. బుధవారం ఉదయం శ్రియ ఓ పోస్ట్ పెట్టింది. ఇందులో ఓ తన ఫొటోతో ఉన్న ఫోన్ నంబర్ స్క్రీన్ షాట్ తీసి పెట్టింది. ఇది తన నంబర్ కాదని, తన పేరుతో సెలబ్రిటీలకు మెసేజ్ చేసి వాళ్ల టైమ్ వేస్ట్ చేయొద్దని పేర్కొంది. తాను అభిమానించే వ్యక్తులకు.. కలిసి సినిమాలు చేయాలని ఉందని చెబుతూ సదరు వ్యక్తి ఫేక్ వాట్సాప్ ఖాతా నుంచి మెసేజులు పెడుతున్నాడని, ఇది తన దృష్టికి వచ్చిందని చెప్పుకొచ్చింది. దీనిపట్లు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. శ్రియ కెరీర్ విషయానికొస్తే అప్పట్లో తెలుగు, తమిళ, హిందీలో హీరోయిన్‌గా చేసింది. ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్ట్, ఐటమ్ సాంగ్స్ చేస్తోంది. ఈ ఏడాది 'మిరాయ్'లో తల్లిగా ఆకట్టుకుంది. ప్రస్తుతం 'నాన్ వయలెన్స్' అనే తమిళ మూవీ చేస్తోంది.

# నాకు లవ్‌స్టోరీ సినిమాలంటే పిచ్చి ఇష్టం: నాగచైతన్య



"ఒక నటుడిగా, ప్రేక్షకుడిగా నాకు లవ్‌స్టోరీ సినిమాలంటే పిచ్చి ఇష్టం. కోవిడ్ తర్వాత అందరూ యాక్షన్ , సినిమాటిక్ యూనివర్స్, కొత్త వరల్డ్ నేపథ్యంలో వచ్చే సినిమాలకే ప్రేక్షకుల ఆదరణ ఉంటుందని చెప్పారు. కానీ ప్రేమకథలు థియేటర్స్‌లోకి వస్తే, విజయాలు సాధిస్తాయని ఇటీవల మరోసారి ప్రూవ్ అయ్యింది. లవ్‌స్టోరీస్ టైమ్‌లెస్" అని చెప్పారు నాగచైతన్య. ప్రియదర్శి, ఆనంది జంటగా, సుమ కనకాల కీలక పాత్రలో నటించిన చిత్రం 'ప్రేమంటే..'. నవనీత్ శ్రీరామ్ దర్శకత్వంలో రానా సమర్పణలో పుస్కూర్ రామ్మోహన్ రావు, జాన్వీ నారంగ్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 21న విడుదల కానుంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు నాగచైతన్య, దర్శకుడు శేఖర్ కమ్ముల ముఖ్య అతిథులుగా హాజరై, బిగ్ టికెట్‌ను లాంచ్ చేశారు. తొలి టికెట్‌ను రూ.లక్షా పదహారువేల నూటపదహార్లకు కడివేలు సాయి కొనుగోలు చేశారు. నాగచైతన్య మాట్లాడుతూ%-% "ఇండస్ట్రీలో ఉన్న విలక్షణ నటుల్లో ప్రియదర్శి ఒకరు. స్మాల్, బిగ్ బడ్జెట్ చిత్రాలు.. హారర్, కామెడీ, యాక్షన్ , లీడ్ యాక్టర్, హీరో... ఇలా తను ఒక మంచి కెరీర్‌ను బిల్డ్ చేసుకున్నాడు. నవనీత్ ఓ ఫ్రెష్ లవ్‌స్టోరీతో ఆడియన్స్ ముందుకు వస్తున్నందుకు హ్యాపీగా ఉంది. సుమగారు యాక్ట్ చేయడం ఓ సర్‌ప్రైజ్. ఈ టీమ్ అందరికీ శుభాకాంక్షలు" అని చెప్పారు. "ప్రియదర్శి మంచి సినిమాలు చేస్తూ వస్తున్నాడు. నవనీత్ టెన్షన్ లేకుండా కనిపిస్తున్నాడు. సినిమా బాగా వచ్చిందనుకుంటున్నాను. చిన్న సినిమాలు బాగా ఆడుతున్న టైమ్ ఇది. ఈ యంగ్ టీమ్ చేసిన ఈ చిత్రం సక్సెస్ సాధిస్తుందని ఆశిస్తున్నాను" అన్నారు శేఖర్ కమ్ముల. "ఏషియన్స్ ప్రొడక్షన్స్ హౌస్ వంటి ప్రముఖ నిర్మాణ సంస్థలో నేను సినిమా చేసే అవకాశాన్ని ఫ్యాన్స్ ప్రేమ వల్లే పొందగలిగాను" అన్నారు ప్రియదర్శి. "పెళ్లయిన తర్వాత ఎంత కొట్లాడుకున్నా, ఎంత అరుచుకున్నా, ఒక చాయ్ తాగుతూ మాట్లాడుకుని ఎలా సాల్వ్ చేసుకోవచ్చు' అన్నదే ఈ సినిమా కథ" అని తెలి?రు నవనీత్. తెలుగు పరిశ్రమలోనివారిపై సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నవారిని హైపర్ ఆది విమర్శించారు. నిర్మాతలు సురేష్‌బాబు, జాన్వీ నారంగ్ మాట్లాడారు.

## ఏడాదిన్నర తర్వాత.. థియేటర్లలోకి అనుపమ పరమేశ్వరన్ 'లాక్‌డౌన్'




ఈ ఏడాది బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ప్రేక్షకులను పలుకరించింది అనుపమ పరమేశ్వరన్. 2025లో డ్రాగన్, పరదా, కిష్కింధపురి, జేఎస్‌కే.. జానకి వీ వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ, ది పెట్ డిటెక్టివ్, బైసన్ సినిమాలతో మంచి హిట్స్ అందుకుంది. అనుపమ పరమేశ్వరన్ నటించిన తమిళ చిత్రం లాక్‌డౌన్ ఏఆర్ జీవా డైరెక్ట్ చేసిన ఈ మూవీ 2024 జూన్‌లో ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. పలు కారణాలతో వాయిదా పడ్డది. ఫైనల్‌గా ఈ చిత్రం విడుదలకు రెడీ అయింది. మేకర్స్ కొత్త విడుదల తేదీని ప్రకటించారు. ఈ చిత్రాన్ని డిసెంబర్ 5న విడుదల చేస్తున్నట్టు తెలియజేస్తూ కొత్త లుక్ షేర్ చేశారు. అనుపమ పరమేశ్వరన్ చీకటి గదిలో దిగాలుగా పడుకున్న స్టిల్‌తోపాటు ఏదో తెలియని బాధలో, ఆలోచనలో ఉన్నట్టుగా ఉన్న లుక్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. లైకా ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ చిత్రానికి కేఏ శక్తివేళ్ సినిమాటోగ్రఫర్. చార్లీ, నిరోషా, ప్రియా వెంకట్, లివింగ్ స్టన్, ఇందుమతి, రాజ్‌కుమార్, షామ్జి, లొల్లు సభా మారన్, వినాయక్ రాజ్, విధు, అభిరామి, రేవతి, సంజీవీ, ప్రియా గణేశ్, ఆశ ఇతర కీలక పాత్రల్లో నటించారు. లాంగ్ గ్యాప్ తర్వాత వస్తున్న ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేది ఆసక్తికరంగా మారింది.



## రానా సతీమణి మిహికా కళాత్మక ఈవెంట్.. హైదరాబాద్‌లోనే తొలిసారిగా!

హైదరాబాద్ సరికొత్త ఈవెంట్‌కు వేదికగా నిలవనుంది. ఆర్ట్ కనెక్ట్ ఆధ్వర్యంలో సరికొత్త కాంటెపరరీ నౌ అనే కళాత్మక కార్యక్రమం జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్ ఐదు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 34 మంది సీనియర్ కళాకారుల కళలను ప్రదర్శించనున్నారు. హైదరాబాద్‌లో తొలిసారి ఈ ఈవెంట్ ఏర్పాటు చేయడం విశేషం. ఈ ప్రదర్శన నవంబర్ 21 నుంచి 25 వరకు ఫిల్మ్ నగర్‌లోని రామానాయుడు స్టూడియో సమీపంలో ఉన్న స్పిరిట్ కనెక్ట్‌లో జరగనుంది. ఈ ఈవెంట్‌లో చెన్నైకి చెందిన అశ్వితాస్‌తో కలిసి ఓజాస్ ఆర్ట్, అసైన్, ఆర్చర్ ఆర్ట్ గ్యాలరీ, ఆర్ట్ అలైవ్ గ్యాలరీతో కలిసి ఆర్ట్ షోను ఆర్ట్ కనెక్ట్ హైదరాబాద్ ప్రదర్శించనుంది. ఇది కేవలం ఒక కళా ప్రదర్శన మాత్రమే కాదు.. కళలను ప్రతిబింబించడానికి, ప్రారంభించడానికి ఇదొక ఆహ్వానమని ఆర్ట్ కనెక్ట్ వ్యవస్థాపకురాలు, రానా సతీమణి మిహీకా దగ్గుబాటి తెలిపారు. ఈ సందర్భంగా అశ్విత డైరెక్టర్ అశ్విన్ ఈ రాజగోపాలన్ మాట్లాడుతూ.. 'ఆర్ట్ కనెక్ట్‌తో మా సహకారం ఆలోచనాత్మక, సాంస్కృతిక సంభాషణకు భాగస్వామ్యంలాంటిది. జ్ఞాపకశక్తి, గుర్తింపు, రూపంతో మాట్లాడే రచనలను ఎదుర్కొనే అరుదైన అవకాశాన్ని కాంటెంపరరీ నౌ అందిస్తుందని' అన్నారు.



## వా వాతియార్ తెలుగు టైటిల్ ఇదే.. హైప్ పెంచుతోన్న కార్తీ నయా లుక్

తమిళంతోపాటు తెలుగులో కూడా మంచి ఫ్యాన్ బేస్ ఉన్న కోలీవుడ్ స్టార్ యాక్టర్లలో ఒకడు కార్తీ ఈ టాలెంటెడ్ యాక్టర్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం వా వాతియార్ నలన్ కుమారస్వామి దర్శకత్వం వహిస్తున్నాడు. ఉప్పెన ఫేం కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుండగా.. సత్యరాజ్, రాజ్‌కిరణ్, జీఎం సుందర్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. స్టూడియో గ్రీన్ పతాకంపై కేఈ జ్ఞానవేల్ రాజా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని డిసెంబర్‌లో తమిళంతోపాటు తెలుగులో కూడా విడుదల చేయనుండగా.. విడుదల తేదీపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక కార్తీ సినిమాలకు తెలుగులో కూడా మంచి మార్కెట్ ఉంటుందని తెలిసిందే. తాజాగా చిత్ర నిర్మాణ సంస్థ స్టూడియో గ్రీన్ తెలుగు టైటిల్‌ను ఫిక్స్ చేసింది. ఈ చిత్రం తెలుగులో అన్నగారు వస్తారు టైటిల్‌తో రిలీజ్ కానుంది. కార్తీ ఖాకీ చొక్కాలో స్టైలిష్ రెడ్ గాగుల్స్ పెట్టుకుని డిఫరెంట్ లుక్‌లో కనిపిస్తున్న పోస్టర్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. అన్నగారు వస్తారు చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. కార్తీ కెరీర్‌లో వన్ ఆఫ్ ది సూపర్ హిట్‌గా నిలిచిన ఆవారా చిత్రం నవంబర్ 22న తెలుగులో రీరిలీజ్ కాబోతుందని తెలిసిందే.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332